TELTEL/2021/81079

తెలుగు జాతీయ దినపత్రిక

అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

మంగళవారం జూలై 9,2024

## సీఎంను కలసిన భారాస ఎమ్మెల్సీ చల్లా



2

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231

DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com

సబ్ ఎడిటర్లు కావలెను.

ప్రారంభమైన అనతి కాలంలోనే తెలుగు రాష్ట్రాల ప్రజల అభిమానాన్ని చూరగొంటూ తెలుగు మీడియా రంగంలో దూసుకుపోతున్న విజేత తెలుగు జాతీయ దినపత్రికకు సెంట్రల్ డెస్క్ జిల్లా టాబ్లాయిడ్‌లలో పని చేయుటకు సబ్ ఎడిటర్లు కావలెను.

ఎడిటింగ్ నైపుణ్యంతో పాటూ ఆకర్షణీయంగా పేజినేషన్ చేయగలగాలి. కోరుకున్న వారికి వర్క్‌ఫ్రం హోమ్ కల్పించబడును.

సంపుటి :04 సంచిక :158 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ మంగళవారం జూలై 9,2024 పేజీలు :8 వెల :రూ 6/-

# నైపుణ్యమే యువత భవిత

**యుద్ధప్రాతిపదికన స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు**

**23లోగా నివేదిక సమర్పించాలి**

**ఉన్నతాధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు**

**పారిశ్రామిక రంగ ప్రముఖులతో భేటీ**



**'అక్షర విజేత తెలంగాణ స్టేట్**

యువతకు అధునాతన పరిజ్ఞానం ఎంతో కీలకమని.. దాన్ని సమగ్రంగా అందించేలా నైపుణ్య విశ్వవిద్యాలయం(స్కిల్ యూనివర్సిటీ) నెలకొల్పాలనేది తమ ప్రభుత్వ సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో స్కిల్ వర్సిటీ ఏర్పాటుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ నెలాఖరున జరిగే అసెంబ్లీ సమావేశాలకు ముందే.. జులై 23 లోపు నైపుణ్య వర్సిటీ ఏర్పాటుకు అవసరమైన స్పష్టమైన ప్రతిపాదనలతో నివేదిక సమర్పించాలని పరిశ్రమలు, విద్యా శాఖల అధికారులకు సూచించారు. ఇందుకు అవసరమైన సహకారాన్ని అందించాలని పారిశ్రామిక రంగ ప్రముఖులను సీఎం కోరారు. ఆ ప్రతిపాదనలను పరిశీలించి 24 గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందన్నారు. నైపుణ్యాభివృద్ధి వర్సిటీ ఏర్పాటుపై పారిశ్రామికరంగ ప్రముఖులతో ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో ఆ ప్రతిపాదనలను పరిశీలించి 24 గంటల్లో ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకుంటుందన్నారు. నైపుణ్యాభివృద్ధి వర్సిటీ ఏర్పాటుపై పారిశ్రామికరంగ ప్రముఖులతో ముఖ్యమంత్రి రేవంత్ సోమవారం గచ్చిబౌలిలోని ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో సమావేశమయ్యారు. ఇందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కిల్ వర్సిటీ ఏర్పాటుపై అధికారులు, పారిశ్రామిక ప్రముఖుల అభిప్రాయాలను సీఎం అడిగి తెలుసుకున్నారు. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుకు ఐఎస్‌బీ తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందనే చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరికులమ్, కోర్సులకు సంబంధించి మంత్రి శ్రీధర్‌బాబుతో చర్చించాలని చెప్పారు. 15 రోజుల వ్యవధే ఉన్నందున ప్రతి అయిదు రోజులకోసారి సమావేశం కావాలని సీఎం వారికి మిగతా 2 పేజీలో

# పేరుకుపోతున్న పరిహారం కేసులు



**'అక్షర విజేత తెలంగాణ స్టేట్**

బహిరంగ మార్కెట్‌లో భూముల విలువకు.. భూ సేకరణ నోటిఫికేషన్ ద్వారా ప్రకటించిన ధరకు పొంతన లేదని సిద్దిపేట జిల్లాలో కాలువల కింద భూమిని ఇచ్చేందుకు నిరాకరిస్తూ కొందరు కేసులు వేశారు. తమ గ్రామంలోని భూములు తీసుకుని.. ప్రత్యామ్నాయంగా ఇస్తున్న స్థలాలతో ఉపయోగం లేదని డిండి ప్రాజెక్టు కింద రైతులు పిటిషన్ దాఖలు చేశారు. సంగారెడ్డి జిల్లాలో నిమ్జ్, రంగారెడ్డి జిల్లాలో ఫార్మాసిటీ కోసం ప్రభుత్వం సేకరిస్తున్న భూములకు ఇస్తున్న ధరలపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇవి కొన్ని ఉదంతాలే. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువలు, పరిశ్రమలు, రహదారుల నిర్మాణాల కోసం సేకరిస్తున్న భూములకు చెల్లించాల్సిన పరిహారానికి సంబంధించిన కేసులు పేరుకుపోతున్నాయి. బహిరంగ మార్కెట్‌కు భిన్నంగా ధరలను నిర్ణయించడంతోనే బాధితులు తమ భూములు ఇచ్చేందుకు ముందుకు రావడం మిగతా 2 పేజీలో

# మన్యంలో కంటెయినర్ ఆసుపత్రి

**'అక్షర విజేత తెలంగాణ స్టేట్**

ఏటా వర్షాకాలంలో మన్యం ప్రాంతంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతుండడంతో ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. రవాణా సౌకర్యం లేక వైద్య సిబ్బంది మారుమూల గ్రామాల్లోని గిరిజనులకు వైద్యం అందించడం కష్టంగా మారుతోంది. ఇలాంటి పరిస్థితులను అధిగమించి గిరివాసులకు వైద్య సేవలందించేందుకు ములుగు జిల్లా కలెక్టర్ రాష్ట్రంలోనే తొలిసారి ఓ వినూత్న ప్రయోగం చేశారు. కంటెయినర్ రూపంలో అదనపు ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలందించాలని నిర్ణయించారు. జాతీయ రహదారికి సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న ములుగు జిల్లా తాడ్వాయి కంటెయినర్ రూపంలో అదనపు ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేసి సేవలందించాలని నిర్ణయించారు. జాతీయ రహదారికి సుమారు 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న ములుగు జిల్లా తాడ్వాయి మండలం పోచాపూర్ గ్రామానికి చుట్టూ నర్సాపూర్, అల్లిగూడెం, బందాల, బొల్లెపల్లి గ్రామాలుంటాయి. ఇక్కడున్న వారికి వైద్యం చేయాలంటే గోవిందరావుపేట మండలం పస్రా నుంచి వెళ్లాల్సి ఉంటుంది. ఈ ప్రాంత ప్రజలు ప్రతి సోమవారం పస్రాలో జరిగే సంతకొచ్చినప్పుడు సరకులు తీసుకోవడంతో పాటు పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, లేదంటే ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తుంటారు. అత్యవసరమైనా.. సోమవారం వరకు ఆగాల్సిందే. సమయానికి వైద్యం అందక ప్రాణాలు పోయిన సందర్భాలున్నాయి. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని కలెక్టర్ టీఎస్ దివాకర ఓ ప్రత్యేక ఆలోచన చేశారు. అత్యవసర సేవల కోసం కంటెయినర్‌లో మిగతా 2 పేజీలో



# వేధింపులకు తిరిగి వడ్డీతో చెల్లిస్తాం

## భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



**'అక్షర విజేత తెలంగాణ స్టేట్**

తమ పార్టీ నాయకులు, కార్యకర్తలపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వేధింపులకు తిరిగి వడ్డీతో సహా చెల్లిస్తామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడలో ప్రజలు కట్టుకుంటున్న ఇళ్లను సోమవారం రాజకీయ కక్షతో అక్రమంగా కూలగొట్టిన తీరుపై సీఎం రేవంత్‌రెడ్డి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. "ప్రజాపాలనలో ప్రజలకు మద్దతు వెళ్లిన భారాస నాయకులను పోలీసులతో నిర్బంధిస్తారా? మీకు అన్నగా ప్రచారం చేసుకుంటూ మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలపై ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకోండి. లేదంటే ప్రజలు తిరగబడతారు. కాంగ్రెస్ నిర్బంధాలు ప్రజాగ్రహాన్ని నిలువరించలేవు. ప్రజలపై కక్షగట్టి చేస్తున్న వేధింపులకు ప్రజలే ముగింపు పలకడం ఖాయం. భవిష్యత్తులో భారాస మళ్లీ అధికారంలోకి వస్తుంది. వచ్చిన వెంటనే ఆ ఇళ్ల యజమానులకు న్యాయం చేస్తాం. మేము మీలా వేధించాలనుకుంటే.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా పోయేది" అని సీఎంను ఉద్దేశించి కేటీఆర్ 'ప్రజాపాలనలో ప్రజలకు మద్దతు వెళ్లిన భారాస నాయకులను పోలీసులతో నిర్బంధిస్తారా? మీకు అన్నగా ప్రచారం చేసుకుంటూ మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే చేస్తున్న అరాచకాలపై ఇంటెలిజెన్స్ నివేదిక తెప్పించుకోండి. లేదంటే ప్రజలు తిరగబడతారు. కాంగ్రెస్ నిర్బంధాలు ప్రజాగ్రహాన్ని నిలువరించలేవు. ప్రజలపై కక్షగట్టి చేస్తున్న వేధింపులకు ప్రజలే ముగింపు పలకడం ఖాయం. భవిష్యత్తులో భారాస మళ్లీ అధికారంలోకి వస్తుంది. వచ్చిన వెంటనే ఆ ఇళ్ల యజమానులకు న్యాయం చేస్తాం. మేము మీలా వేధించాలనుకుంటే.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా పోయేది" అని సీఎంను ఉద్దేశించి కేటీఆర్ ఆ ప్రకటనలో వ్యాఖ్యలు చభవిష్యత్తులో భారాస మళ్లీ అధికారంలోకి వస్తుంది. వచ్చిన వెంటనే ఆ ఇళ్ల యజమానులకు న్యాయం చేస్తాం. మేము మీలా వేధించాలనుకుంటే.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా పోయేది" అని సీఎంను ఉద్దేశించి కేటీఆర్ ఆ ప్రకటనలో వ్యాఖ్యలు చేశారు..రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ నామరూపాల్లేకుండా పోయేది" అని సీఎంను ఉద్దేశించి కేటీఆర్ ఆ ప్రకటనలో వ్యాఖ్యలు చేశారు..

# పాఠశాలల హేతుబద్ధీకరణ మేలు

**'అక్షర విజేత తెలంగాణ స్టేట్**

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలను హేతుబద్ధీకరించాల్సిన అవసరముందని కేంద్ర విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ విభాగాల ఆధ్వర్యంలో 30,023 పాఠశాలలు నడుస్తుండగా... వాటిలో 45.18% చోట్ల విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తి దారుణంగా ఉన్నట్లు తెలిపింది. ఏకంగా 13,364 పాఠశాలల్లో పిల్లలు 50 మందిలోపే ఉన్నారంది. సమగ్ర శిక్షా ప్రాజెక్టు ఆమోదిత మండలి(పీఏబీ) సమావేశం కోసం తెలంగాణ నుంచి అందిన వివరాలను విశ్లేషించిన కేంద్ర విద్యాశాఖ... వివిధ అంశాలపై రాష్ట్రానికి దిశానిర్దేశం చేసింది. పీఏబీ తీర్మానాలనూ తాజాగా విడుదల చేసింది. రాష్ట్రంలోని 1,213 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా లేదని, 5,821 పాఠశాలలు ఒకే ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయని తెలిపింది. ఈ పరిస్థితుల్లో పాఠశాలలను హేతు బద్ధీకరించాలని... ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో తగినంత మంది ఉపాధ్యాయులను నియమించాలంది. అంటే పిల్లలు లేని పాఠశాలలను సమీపంలోని బడిలో విలీనం చేస్తే అప్పుడు అక్కడ ఉపాధ్యాయుల సంఖ్య పెరుగుతుందని కేంద్రం భావిస్తోంది. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ వర్గాలు మాత్రం తాజా బదిలీలు, పదోన్నతులతో చాలావరకు పరిస్థితిలో మార్పు వచ్చిందని చెబుతున్నాయి. రాష్ట్ర పాఠశాల మిగతా 2 పేజీలో



**13,364 ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య 50 కంటే తక్కువే**

**5,821.. ఏకోపాధ్యాయ పాఠశాలలేనని వెల్లడి**




# పేరుకుపోతున్న పరిహారం కేసులు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

బహిరంగ మార్కెట్‌లో భూముల విలువకు.. భూ సేకరణ నోటిఫికేషన్ ద్వారా ప్రకటించిన ధరకు పొంతన లేదని సిద్దిపేట జిల్లాలో కాలువల కింద భూమిని ఇచ్చేందుకు నిరాకరిస్తూ కొందరు కేసులు వేశారు.

తమ గ్రామంలోని భూములు తీసుకుని.. ప్రత్యామ్నాయంగా ఇస్తున్న స్థలాలతో ఉపయోగం లేదని డిండి ప్రాజెక్టు కింద రైతులు పిటిషన్ దాఖలు చేశారు. సంగారెడ్డి జిల్లాలో నిమ్జ్, రంగారెడ్డి జిల్లాలో ఫార్మాసిటీ కోసం ప్రభుత్వం సేకరిస్తున్న భూములకు ఇస్తున్న ధరలపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.ఇవి కొన్ని ఉదంతాలే. ఈ పరిస్థితుల్లో రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులు, కాలువలు, పరిశ్రమలు, రహదారుల నిర్మాణాల కోసం సేకరిస్తున్న భూములకు చెల్లించాల్సిన పరిహారానికి సంబంధించిన కేసులు పేరుకుపోతున్నాయి. బహిరంగ మార్కెట్‌కు భిన్నంగా ధరలను నిర్ణయించడంతోనే బాధితులు తమ భూములు ఇచ్చేందుకు ముందుకు రావడం లేదని కేసుల తీరుతో అర్థమవుతోంది. హైదరాబాద్‌లోని నాంపల్లిలో ఉన్న రాష్ట్ర భూ సేకరణ, పునరావాసం, పునరాశ్రయ ప్రాధికార సంస్థ(ట్రైబ్యునల్)లో 2017 నుంచి 2024 వరకు నమోదైన 2,431 కేసులు ఇందుకు సంబంధించినవే కావడం గమనార్హం. ట్రైబ్యునల్ వద్ద దాదాపు 30 వేల మందికి సంబంధించిన కేసులు ఉన్నాయి.

**బాధితుల నిరాసక్తత..**

జిల్లాల్లో భూ సేకరణ అథారిటీ(ఎల్ఏ) అధికారులు ప్రాజెక్టులు, ఇతర ప్రయోజనాలకు భూములను సేకరిస్తున్నారు. దీనిలో భాగంగా భూ సేకరణ చట్టం-2013(సవరణ) ప్రకారం స్థానిక మార్కెట్ విలువ(రెవెన్యూ రికార్డుల ప్రకారం) ఆధారంగా నోటిఫికేషన్ జారీ చేస్తున్నారు. డిక్లరేషన్ తీసుకుని అవార్డు ప్రకటిస్తున్నారు. ఇక్కడే బాధితుల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బహిరంగ మార్కెట్ ధరలకు దూరంగా ప్రభుత్వ మార్కెట్ విలువలు ఉంటున్నాయని.. దీంతో తీవ్రంగా నష్టపోతున్నట్లు రైతులు వాపోతున్నారు. ఉదాహరణకు.. ఎకరా వ్యవసాయ భూమికి బహిరంగ మార్కెట్‌లో రూ.50 లక్షలు పలుకుతుంటే ప్రభుత్వ మార్కెట్ విలువ రూ.10 లక్షలలోపే ఉంటోంది. దీనివల్ల ప్రభుత్వానికి భూమి ఇచ్చి ఆ పరిహారంతో వేరేచోట కొనుగోలు చేయడం భారంగా మారుతోందని చెబుతున్నారు. ఇదే తరహాలో గ్రామాలు కోల్పోతున్న ప్రాంతాల్లోనూ స్థలాల ధరలు చాలా తక్కువగా నిర్ణయిస్తున్నారని బాధితులు పేర్కొంటున్నారు. దీంతో పరిహారం చెక్కుల పంపిణీ నిలిచిపోయి చివరికి ఆ అవార్డుకు సంబంధించిన డబ్బును ల్యాండ్ ట్రైబ్యునల్ వద్ద జమ చేస్తున్నారు. అనంతరం ట్రైబ్యునల్ బాధితులకు నోటీసులు జారీ చేస్తున్నా.. ఫలితం ఉండటం లేదు. పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, సీతారామ ఎత్తిపోతలు, డిండి, కాళేశ్వరం కింద కాలువలు, జలాశయాల నిర్మాణాలు, హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో జాతీయ, రాష్ట్ర రహదారుల విస్తరణకు సంబంధించిన కేసులు ఎక్కువగా ఉన్నాయి. పెండింగ్‌కు అనేక కారణాలు ట్రైబ్యునల్ వద్ద కేసులు పెండింగ్ పడటానికి అనేక కారణాలు కనిపిస్తున్నాయి. భూములు ఇచ్చిన చాలా మందికి ట్రైబ్యునల్ వద్ద పరిహారం డిపాజిట్ అయి ఉందనే విషయమే తెలియదు. ఒకసారి అవార్డు ప్రకటించాక ఎప్పటికైనా ఆ భూమిని ప్రభుత్వం సేకరిస్తుందనే అవగాహన ఉండటం లేదు. ఎక్కువ మొత్తం పరిహారానికి డిమాండ్ చేయాలంటే ట్రైబ్యునల్ వద్ద కేసుల్లో వాదనలు వినిపించాలనీ చాలా మందికి తెలియడం లేదు. దీనికితోడు ట్రైబ్యునల్ నోటీసులు జారీ చేస్తున్నా.. అవి బాధితులకు పూర్తి స్థాయిలో అందడం లేదని తెలుస్తోంది.సరిహద్దు వివాదాలు, కుటుంబ సభ్యుల మధ్య వివాదాలతోనూ పరిహారం పంపిణీ నిలిచిపోయిన కేసులు ఉన్నాయి.పట్టా పాసుపుస్తకాల్లో భూమి వివరాలు సరిగా లేకపోవడంతో బాధితులు నిర్ధారణ కాక పంపిణీ నిలిచిపోయినవీ ఉన్నాయి. రికార్డుల్లో భూమి ఒక చోట, వాస్తవ సాగు మరోచోట ఉండటంతో పరిహారం అందని వారూ ఉన్నారు.

# పాఠశాలల హేతుబద్ధీకరణ మేలు

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలోని ప్రభుత్వ పాఠశాలలను హేతుబద్ధీకరించాల్సిన అవసరముందని కేంద్ర విద్యాశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ విభాగాల ఆధ్వర్యంలో 30,023 పాఠశాలలు నడుస్తుండగా... వాటిలో 45.18% చోట్ల విద్యార్థులు, ఉపాధ్యాయుల నిష్పత్తి దారుణంగా ఉన్నట్లు తెలిపింది. ఏకంగా 13,364 పాఠశాలల్లో పిల్లలు 50 మందిలోపే ఉన్నారంది. సమగ్ర శిక్షా ప్రాజెక్టు ఆమోదిత మండలి(పీఏబీ) సమావేశం కోసం తెలంగాణ నుంచి అందిన వివరాలను విశ్లేషించిన కేంద్ర విద్యాశాఖ... వివిధ అంశాలపై రాష్ట్రానికి దిశానిర్దేశం చేసింది. పీఏబీ తీర్మానాలనూ తాజాగా విడుదల చేసింది. రాష్ట్రంలోని 1,213 పాఠశాలల్లో ఒక్క విద్యార్థి కూడా లేదని, 5,821 పాఠశాలలు ఒకే ఉపాధ్యాయుడితో నడుస్తున్నాయని తెలిపింది. ఈ పరిస్థితుల్లో పాఠశాలలను హేతుబద్ధీకరించాలని... ముఖ్యంగా ప్రాథమిక పాఠశాలల్లో తగినంత మంది ఉపాధ్యాయులను నియమించాలంది. అంటే పిల్లలు లేని పాఠశాలలను సమీపంలోని బడిలో విలీనం చేస్తే అప్పుడు అక్కడ ఉపాధ్యాయుల సంఖ్య పెరుగుతుందని కేంద్రం భావిస్తోంది. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ వర్గాలు మాత్రం తాజా బదిలీలు, పదోన్నతులతో చాలావరకు పరిస్థితిలో మార్పు వచ్చిందని చెబుతున్నాయి.

**డైట్లలో 68% అధ్యాపకుల ఖాళీలు**

రాష్ట్రంలో పాఠశాల విద్యకు సంబంధించి పలు అంశాలను విశ్లేషించిన కేంద్రం... డైట్లను విశిష్ఠ ప్రతిభా కేంద్రాలుగా మార్చేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వానికి పలు సూచనలు చేసింది.

తెలంగాణలో 10 ప్రభుత్వ డైట్లు (డీఈడీ కోర్సులందించే) ఉండగా... వాటిల్లో 67.83% అధ్యాపకుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పాఠశాల విద్యలో అత్యంత కీలకమైన ఎస్‌సీఈఆర్‌టీలోనూ 46.15% ఖాళీలే. ఈ సంస్థలకున్న ప్రాధాన్యం దృష్ట్యా యుద్ధప్రాతిపదికన ఖాళీలను భర్తీ చేయాలి. 9.44% బడుల్లో బాలురకు, 5.86% పాఠశాలల్లో బాలికలకు, 15.45% బడుల్లో దివ్యాంగులకు మూత్రశాలలు లేవు. మేం మంజూరు చేసినా ఇప్పటికీ 18.13% సైన్స్ ల్యాబ్‌లు, 11.70% కంప్యూటర్ ల్యాబ్‌లు, 71% నైపుణ్య విద్య ల్యాబ్‌లు పూర్తి చేయలేదు. ۶ రాష్ట్రంలోని మొత్తం ప్రభుత్వ బడుల్లో 76% చోట్ల ఉపాధ్యాయుల ఫొటోలను ప్రదర్శించారు. మిగిలిన 24% చోట్ల పూర్తి చేయాలి.

# నైపుణ్యమే యువత భవిత

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి



యూనివర్సిటీ ఏర్పాటుకు ఐఎస్‌బీ తరహాలో ఒక బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంటుందనే చర్చ జరిగింది. అప్పటివరకు ఈ సమావేశానికి హాజరైన ప్రతినిధులందరినీ తాత్కాలిక బోర్డుగా భావించాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. ఆర్థికపరమైన అంశాలను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో, కరికులమ్, కోర్సులకు సంబంధించి మంత్రి శ్రీధర్‌బాబుతో చర్చించాలని చెప్పారు. 15 రోజుల వ్యవధే ఉన్నందున ప్రతి అయిదు రోజులకోసారి సమావేశం కావాలని సీఎం వారికి దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలా? లేదా ప్రభుత్వమే ఈ బాధ్యతలను చేపట్టాలా? మరేదైనా విధానం అనుసరించాలా? అనేది కూడా పరిశీలించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. యూనివర్సిటీ ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు, ప్రాజెక్టు రిపోర్టులన్నీ తయారు చేసేందుకు ఆ రంగంలో నిపుణులైన ఒక కన్సల్టెంట్‌ను నియమించుకోవాలని చెప్పారు. వర్సిటీ వ్యవహారాలకు పరిశ్రమల శాఖ నోడల్ డిపార్టుమెంట్‌గా వ్యవహరిస్తుందన్నారు. ఈ సమావేశానికి ఐటీ పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, 'ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రమోషన్' స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్‌రెడ్డి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్ ఛైర్మన్ సతీశ్‌రెడ్డి, భారత్ బయోటెక్ ప్రతినిధి హరిప్రసాద్, క్రెడాయ్ ప్రెసిడెంట్ శేఖర్‌రెడ్డి, 'ఐ ల్యాబ్స్' శ్రీనిరాజు హాజరయ్యారు. సమావేశానికి ముందు ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజీలో నిర్మిస్తున్న కన్వెన్షన్ సెంటర్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారు. దాదాపు ఇరవై నిమిషాల పాటు కలియ తిరిగి.. అందులో ఉండే సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అక్కడే కాలేజీ సిబ్బందితో కలిసి గ్రూప్ ఫొటో దిగారు.

# మన్యంలో కంటెయినర్ ఆసుపత్రి

**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

అత్యవసరమైనా.. సోమవారం వరకు ఆగాల్సిందే. సమయానికి వైద్యం అందక ప్రాణాలు పోయిన సందర్భాలున్నాయి. వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని కలెక్టర్ టీఎస్ దివాకర ఓ ప్రత్యేక ఆలోచన చేశారు. అత్యవసర సేవల కోసం కంటెయినర్‌లో ఆరోగ్య ఉపకేంద్రం ఏర్పాటుచేసి సుమారు ఆరు నెలలు సేవలందిచాలనుకున్నారు. నాలుగు పడకల కోసం సుమారు రూ.7 లక్షల వ్యయంతో దీన్ని రూపొందించారు. రెండు రోజుల క్రితం హైదరాబాద్ నుంచి ప్రత్యేక వాహనంలో తీసుకొచ్చి పోచాపూర్‌లో ఏర్పాటుచేశారు. ఈ వారంలో ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# పోలీసులకే కష్టమొస్తే..!

## అధికమవుతున్న అధికారుల వేధింపులు

## అఘాయిత్యాలకు పాల్పడుతున్న సిబ్బంది




**అక్షర విజేత తెలంగాణ స్టేట్**

మొదటిపేజీ తరువాయి

సామాన్యులకు సమస్యలుంటే పోలీసులకు చెప్పుకొంటారు. మరి వారికే కష్టమొస్తే..? అది కూడా పైఅధికారుల నుంచైతే..? ఆ బాధ ఎవరితో పంచుకోవాలి, ఎలా బయటపడాలి? ధైర్యం ఉన్నవాళ్లు బదిలీ చేయించుకుని వెళ్లిపోవడమో, సెలవు పెట్టడమో చేస్తుంటారు. ధైర్యం లేనివారు ఆత్మహత్యకు పాల్పడుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎస్సై శ్రీరాముల శ్రీను ఉదంతమే ఇందుకు నిదర్శనం. పోలీసుశాఖలో అధికారుల వేధింపులు కొత్త కాకున్నా.. ఇలాంటి ఘటనలు బయటపడ్డప్పుడు మాత్రం దీనిపై చర్చ జరుగుతోంది. ఆ తర్వాత అంతా మరిచిపోతున్నారు. క్రమశిక్షణతో మసలుకోవాల్సిన పోలీసుశాఖలో ఇదే క్రమశిక్షణ కిందిస్థాయి సిబ్బందికి శాపంగా మారుతోంది. తాము చెప్పినట్లు వినకపోతే పైఅధికారులు వేధింపులకు పాల్పడుతుంటారు. డ్యూటీల మీద డ్యూటీలు వేస్తారు, చేయలేకపోతే చర్యలకు ఉపక్రమిస్తారు. తమ మాట వినని వారికి వరుసగా నైట్‌డ్యూటీ వేయొచ్చు. ఆ సమయంలో ఏ చిన్న ఘటన జరిగినా వైఫల్యంగా చూపిస్తూ పైఅధికారులకు ఫిర్యాదు చేసి చర్యలకు ఉపక్రమించవచ్చు. తనకే ఎందుకు వరుసగా నైట్‌డ్యూటీలు వేస్తున్నారని ప్రశ్నిస్తే, సిబ్బంది కొరత కాబట్టి తప్పడంలేదని చెప్పొచ్చు. పైఅధికారి తలచుకుంటే ఏదో ఒక కారణం చెప్పి కిందిస్థాయి సిబ్బందిపై చర్యలు తీసుకోవచ్చు.

**సస్పెన్షన్లకు లెక్కలేదు**

రాష్ట్రవ్యాప్తంగా సగటున రోజుకు 10 నుంచి 15 మంది వరకూ ఏదో ఒక కారణంతో కింది స్థాయి సిబ్బంది సస్పెండవుతుంటారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. పోలీసుశాఖలో జరుగుతున్నన్ని సస్పెన్షన్లు మరే ప్రభుత్వశాఖలో ఉండవంటే అతిశయోక్తికాదు. ఇక్కడ అధికారాలు అప్పుడప్పుడూ దుర్వినియోగం అవుతున్నాయన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎస్సై శ్రీరాముల శ్రీను తన ఇబ్బందులను సీఐకి విన్నవించుకుంటే ఆయన పరిష్కరించకపోగా.. సూటిపోటి మాటలతో వేధించేవారని, మెమోలు ఇచ్చి ఇబ్బంది పెట్టేవారని ఆయన తన వీడియో వాంగ్మూలంలో పేర్కొన్నారు.

2016లో సిద్దిపేట జిల్లా కుక్కునూరుపల్లి ఎస్సై రామకృష్ణారెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డారు. హైవేకు ఆనుకొని ఉన్న ఈ స్టేషన్‌కు ఇసుక లారీల ద్వారా పెద్దఎత్తున ఆదాయం వస్తుందని, ఈ మామూళ్ల వసూలు కోసం పైఅధికారులు వేధింపులకు పాల్పడటం వల్లనే రామకృష్ణారెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డారని అప్పట్లో ఆరోపణలు వెల్లువెత్తాయి.

పదవీ విరమణ చేసిన ఒక ఉన్నతాధికారి తన కిందిస్థాయి సిబ్బందికి నరకం చూపించేవారు. ఎక్కువకాలం కేంద్ర సర్వీసులు, నాన్‌ఫోకల్ పోస్టులకే పరిమితమైన ఆ అధికారి ఒకసారి తన క్యాంప్ క్లర్క్ రాసిన లేఖలో తప్పు వచ్చిందన్న కారణంతో చెంపదెబ్బలు కొట్టేందుకు సిద్ధమయ్యారు. 'నేనయితే రెండు దెబ్బలు కొడతా, నువ్వయితే ఐదు దెబ్బలు కొట్టుకో, అది కూడా గట్టిగా శబ్దం వచ్చేలా' అంటూ హూంకరించడంతో హడలిపోయిన ఆ ఉద్యోగి తనను తాను చెంపదెబ్బలు కొట్టుకొని తర్వాత మూర్ఛపోయారు.

**ఆర్డర్లీ వ్యవస్థదీ ఇదే పరిస్థితి**

పోలీసుశాఖలో ఆర్డర్లీ వ్యవస్థపై ఎప్పటినుంచో విమర్శలున్నాయి. ముఖ్యంగా 2012లో హైదరాబాద్‌కు చెందిన కానిస్టేబుల్ మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గ్వాలియర్ సమీపంలోని జైల్‌పుర్ గ్రామం వద్ద అనుమానాస్పద స్థితిలో మరణించారు. ఆక్టోపస్ విభాగానికి అప్పట్లో అదనపు డీజీగా పనిచేసిన వివేక్ దూబే దిల్లీలోని తన ఇంట్లో పనిచేసేందుకు మురళీనాథ్ అనే కానిస్టేబుల్‌ను పంపారు. అక్కడేం జరిగిందో తెలియదు కానీ.. కానిస్టేబుల్ మధ్యప్రదేశ్‌లో మరణించారు. అయితే అక్కడి సిబ్బంది హుటాహుటిన మురళీనాథ్ మృతదేహాన్ని ఖననం చేయడం విమర్శలకు దారితీసింది. ఇక్కడ పనిచేస్తున్న సిబ్బందిని ఇతర రాష్ట్రాల్లోని తమ ఇళ్లకు పంపడంపై విమర్శలు వెల్లువెత్తాయి. దాంతో ఆర్డర్లీ వ్యవస్థలో మార్పులు చేయాలని, ఇందుకోసం ప్రత్యేకంగా నియామకాలు చేపట్టాలి తప్ప పోలీసుశాఖ నుంచి తీసుకోకూడదని అప్పటి ప్రభుత్వం అభిప్రాయపడింది. దీనిపై ఉన్నతాధికారులతో చర్చలు జరిపింది. తర్వాత అంతా మర్చిపోయారు. ఎస్సై శ్రీను ఆత్మహత్య ఉదంతం లాంటివి భవిష్యత్తులో జరగకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలనే అభిప్రాయం పోలీసు సిబ్బందిలో వ్యక్తమవుతోంది.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం




విజేత
మంగళవారం జూలై 9,2024
హైదరాబాద్


## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి



అక్షర విజేత ఉమ్మడి మహబూబ్నగర్ బ్యూరో

హైదరాబాదులోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధిపై సమీక్షించారు. ఎమ్మెల్సీ ముఖ్యమంత్రి కి వినతిపత్రం ఇవ్వడం జరిగినది. రాయచూరు -ఐజ శాంతినగర్ అలంపూర్ నందికొట్కూరు శ్రీశైలం ( అంతర్రాష్ట్ర హైవే ) 4వే లైన్ రోడ్డు వేస్తే బాగుంటుందని జోగులాంబ ఆలయం అభివృద్ధి అవుతుందని.మల్లమ్మ కుంట రిజర్వాయర్ వల్లూరు రిజర్వాయర్,అలంపూర్ వాసులకు ఆరోగ్యశ్రీ ఆంధ్రప్రదేశ్ లోని కర్నూల్ లో కూడా వర్తించేలా... నెట్టెంపాడు 100 ప్యాకేజ్ పై.. ఇలా పాలు... అంశాలు ముఖ్యమంత్రి కి వినతిపత్రంలో అందజేయడం జరిగినది.ఇటిక్యాల మండలం వల్లూరు గ్రామానికి చెందిన ఇస్మాయిల్ మరియు ఇబ్రహీం కుటుంబానికి 20 లక్షలు ఆర్థిక సహాయం మంజూరు చేయాలని ముఖ్యమంత్రి సహాయ నిధి అభ్యర్థన. 1) షేక్ సమీర్ (18) సంవత్సరాలు 2) షేక్ రిహాన్ (14) ఇస్మాయిల్ ఇద్దరు కుమారులు 3) షేక్ అఫ్రిన్ (17) సంవత్సరాలు 4) షేక్ నౌషిన్ (13) సంవత్సరాలు ఇబ్రహీం కుమార్తెలు ఇద్దరు దురదృష్టవశాత్తు కృష్ణా నదిలో స్నానానికి వెళ్లి మరణించారు. ముఖ్యమంత్రి నిధిలో ఆ కుటుంబాలకు సాయం అందించాలని కోరారు. ముఖ్యమంత్రి దీనికి సానుకూలంగా స్పందించారు.బి

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన గద్వాల ఎమ్మెల్యే.



అక్షర విజేత గద్వాల బ్యూరో

జోగులాంబ గద్వాల నియోజకవర్గం ధరూర్ పరిధిలోని బూరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డి మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంటా నాయకులు సుదర్శన్ రెడ్డి, విజయభాస్కర్ రెడ్డి, విజయ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



అక్షర విజేత గద్వాల బ్యూరో

గద్వాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నందు దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు ,నాయకులు పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు.

### ముఖ్య అతిథిగా హాజరైన జెట్టిగురునాధరావు



అక్షర విజేత జీలుగుమిల్లి.

ఏలూరు జిల్లా. పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి మండలం దర్భగూడెం పంచాయతీ లో మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి రాంబాబు అధ్యక్షతన దర్భగూడెం లక్ష్మీపురం గ్రామంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పోలవరం నియోజకవర్గం పరిశీలకులు జెట్టి గురునాధరావు ముఖ్య అతిథిగా హాజరైనారు. ముందుగా వైఎస్ రాజశేఖరరెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహానేత, మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.ఆర్ రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చేసిన సేవలు అమోఘం అని అన్నారు. ఆయన ముఖ్య మంత్రిగా ఉన్న రోజుల్లో ఆయన రూపొందించిన పథకాలు దేశానికే దిక్సూచీల మారాయని, ముఖ్యంగా రైతులకు ఉచిత విద్యుత్ పథకం, రైతులకు ఏక కాలంలో లక్ష రూపాయల పంట రుణమాఫీ, 104, 108 అత్యవసర వైద్య సేవలు, ఆరోగ్య శ్రీ, విద్యార్థులకు ఫీజ్ రీ-ఇంబార్సుమెంట్ పథకం ద్వారా పేదలకు ఉన్నత విద్యను అందించడం, అర్హత కలిగిన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లు పథకం, ఇందిర జల ప్రభ ద్వారా పేదలకు బోర్లు వేయించడం లాంటి అత్యున్నత పథకాలతో దేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆత్మ గౌరవాన్ని పెంచి, దేశం మొత్తం గర్వించదగ్గ నాయకుడిగా మన్ననలు పొందాడని కొనియాడారు. ఆయన వ్యూహాత్మకంగా, ప్రతిష్టాత్మకంగా, ప్రణాళిక బద్ధంగా చేసిన ప్రతి ఒక్క పథకం విజయవంతం అయి పేదల పాలిట పెన్నిధి వై.ఎస్.ఆర్. అయ్యారని ఆంధ్రప్రదేశ్లో వైఎస్ఆర్ వివిధ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్టాన్ని అభివృద్ధిపథంలో నడిపారని జెట్టి గురునాధరావు తెలిపారు. ఇవ్వాళ మహానేత వై.ఎస్.ఆర్. 75వ జయంతి సందర్భముగా మా ఘన నివాలులు అర్పిస్తున్నామని జెట్టి అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ జంగారెడ్డిగూడెం మండల ప్రెసిడెంట్ హరిబాబు జడ్పిటిసి పోల్నాటి బాబ్జి ముప్పిడి శ్రీను సర్పంచ్ సున్న ఉషారాణి ఎంపీటీసీ కంచర్ల సుధారాణి ఉప సర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి ఉప సర్పంచ్ కేతిరెడ్డి రాఘవరెడ్డి తాటియాకులగూడెం ఎంపీటీసీ సున్నం సురేష్ పంచాయతీ బోర్డు మెంబర్ కుమ్మరపల్లి ప్రకాశం అంబటి పుల్లారెడ్డి పి జగన్ మోహన్ రెడ్డి కొప్పుల చౌదర రెడ్డి గూడేల్లి రవి జాల పెద్దిరాజు పిల్ల గోల శ్రీను కంచర్ల పాండు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మహిళలు ఎక్కడికి ప్రయాణం చేసినా బస్సు ఫ్రీ అని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం

అక్షర విజేత గద్వాల్ బ్యూరో

.గద్వాలలో ఆర్టీసీ బస్సులో మహిళలకు టికెట్లు తీసుకోవాలని హుకుం జారీ.

ప్రభుత్వ జిల్లా అధికారులు విచారణ చేపట్టాలని కోరుతున్న మహిళ ప్రయాణికులు

జోగులాంబ గద్వాల జిల్లాతెలంగాణ కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల హామీలలో ఇచ్చిన విధంగా మహిళలకు ఉచిత బస్సు అనే పథకాన్ని ప్రవేశపెట్టింది. తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా మహిళలకు మాత్రమే ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది. గద్వాల జిల్లా కేంద్రం నుండి కొన్ని ఏళ్ల తరబడి శ్రీశైలానికి బస్సు వెళ్లడం జరుగుతుంది. గద్వాల్ నుంచి శ్రీశైలం కు ఎక్స్ ప్రెస్ బస్సు ను నడిపే ఆర్టీసీ అధికారులు నేడు కొత్త రూల్స్ కు శ్రీకారం చుట్టి ఎక్స్ ప్రెస్ బస్సు కు బదులు డీలక్స్ బస్సును నేటి నుంచి శ్రీశైలం కు ఏర్పాటుచేసి మహిళలకు కూడా టికెట్లు తీసుకోవాలని హుకుం జారీ చేస్తున్న సంఘటన గద్వాల ఆర్టీసీ లో జరిగింది ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏ బస్సులో వెళ్ళినా మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం అని చెప్పినప్పటికీ దానికి విరుద్ధంగా మహిళల నుంచి డబ్బులు వసూలు చేయడం ఆశ్చర్యానికి గురి చేస్తుందని మహిళలు సోషల్ మీడియాకు తెలిపారు. ఇట్టి విషయంపై జిల్లా ప్రభుత్వ అధికారులు విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరుతున్నారు మహిళా ప్రయాణికులు.




## పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నాయకుడు వైయస్




అక్షర విజేతపెబ్బేరు

పట్టణమండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకపెబ్బేరుపట్టణ కేంద్రంలో దివంగత ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకులవెంకట్ రాములు యాదవ్ అధ్వర్యంలో నిర్వహించగా ఇట్టి కార్యక్రమంలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి జయంతి సందర్భంగా కేక్ కట్ చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ 108,104 వంటి వైద్య సేవలు, రైతు రుణమాఫీ, స్కాలర్షిప్,ఫీజు రీఎంబర్స్మెంట్, వంటి ఎన్నో సంచాలనాత్మక పథకాలను తీసుకొచ్చి పేదల బ్రతుకుల్లో వెలుగులు నింపారని కొనియాడారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తి వారి ఆశయాల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన కృషి చేస్తుందని తెలుపుతూ వారికి ఘన నివాళులర్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండరామిరెడ్డి,రాంపురం సహదేవుడు,జనుపల్లి మహేశ్వర్ రెడ్డి, సాయి రెడ్డి, వల్లపురెడ్డి రణధీర్ రెడ్డి,తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి,కో ఆప్షన్ సభ్యులు ఎండి ముస్తాక్, మాజీ సర్పంచ్ సుగురు రాజశేఖర్ గౌడ్, విజయసింహారెడ్డి,బి.సి. సెల్ అధ్యక్షులు వెంకటరత్నం నాయుడు,గుమ్మడం హరిబాబు,ఈశ్వర్ రెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్, బున్యదిపురం నరేందర్,మైనార్టీ సెల్ అధ్యక్షులు షాబ్బదిన్, బున్యదిపురం విజయ్ గౌడ్ ,రాజు నాయక్,యూత్ కాంగ్రెస్ సోషల్




మీడియా రమేష్, గుడిసె శివకుమార్, మిద్దె శ్రీకాంత్, రాజు నాయక్ శ్రీనివాస్ రెడ్డి కృష్ణయ్య, తిప్పాయపల్లి ఎల్ల స్వామి,నవీన్ గౌడ్, పాలెం జగదీశ్వర్ రెడ్డి, తిరుపతయ్య, బాలరాజు,యువ నాయకులు గొడుగు భాను ప్రకాష్,ఇటిక్యాల శ్రీకాంత్, గంధం అంజి ఎండి అరిఫ్ శ్రీనివాస్ రెడ్డి, రాజు రెడ్డి, సతీష్ ఖాజా, వడ్డే అంజి, నిజాం,తదితరులు పాల్గొన్నారు



## రిటైర్డ్ సబ్ ఇన్స్పెక్టర్ వెంకట రమణా రెడ్డిని శాలువతో సత్కరించిన .. మాజీ ఎమ్మెల్యే గండ్ర



అక్షర విజేత,జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:
ములుగు జిల్లా,మంగపేట పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన రేగొండ మండలం,దుంపిల్లపల్లి గ్రామ వాస్తవ్యులు ఎస్ ఐ రమణా రెడ్డి ఈ రోజు హన్మకొండలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఎస్ ఐ రమణా రెడ్డి నీ శాలువాతో సత్కరించి,పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియచేశారు..

## గురు పౌర్ణమి గోడ పత్రికలను ఆవిష్కరించిన శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు పత్తిపాటి పుల్లారావు





అక్షర విజేత చిలకలూరిపేట
శ్రీ దత్త సాయి అన్నదాన సమాజం మరియు జయ జయ సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల 21న గురు పౌర్ణమిని పురస్కరించుకొని రూపొందించిన గోడపత్రికలను ప్రస్తుత శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు పత్తిపాటి పుల్లారావు చేతులమీదుగా అవిష్కరింప చేశారు, అనంతరం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రమేష్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది, శాసనసభ్యులు పత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ అందరికీ సద్గురు అనుగ్రహం అవసరమని గురుబలం ఉంటే జీవితంలో అన్నీ సాధించుకోవచ్చని తెలిపారు, అందరూ గురు పౌర్ణమి రోజున వారి వారి గురువులను పూజించి ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని కోరారు, ఈ కార్యక్రమంలో జయ జయ సాయిట్రస్ట్ చైర్మన్ పూసపాటి బాలాజీ ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ దేవరకొండ నాగేశ్వరరావు, పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు కొత్తూరి హనుమంతరావులు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే గారిని సన్మానించిన సీనియర్ నాయకులు



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ చేరిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కి జిల్లా పార్టీ సీనియర్ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.జిల్లా పార్టీ సీనియర్ నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ తిమ్మారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, సత్యం రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, రమేష్ రెడ్డి, అజయ్ , చంద్రశేఖర్ రెడ్డి,అశోక్ రెడ్డి, శ్రీరాములు రెడ్డి, రంజిత్, ప్రవీణ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి ఉత్సవాలు

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసరి లింగారావు ఆధ్వర్యంలో



అక్షర విజేత కొండపాక
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వై యస్ రాజశేఖరెడ్డి 75వ జయంతి సందర్భంగా కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసరి లింగారావు ఆధ్వర్యంలో వెలికట్ట ఎక్స్ రోడ్ వద్ద వారి చిత్ర పటానికి పూల మాల వేసి జయంతి సంభారాలు చేసుకోవడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా, ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం, యువజన అధ్యక్షులు పర్శరాములు, ఎస్ సి సెల్ కొమ్ము మల్లికార్జున్, మాజీ ఎంపీపీ అనసూయ కనకరములు,దుద్దెడ తాజా మాజీ సర్పంచ్ మహాదేవ్ గౌడ్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ బూర్గుల సురేందర్ రావు, పంజా చిరంజీవి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మెరుగు ప్రభాస్,ఎన్ ఎస్ యు ఐ త్రినేష్, మండల యువజన నాయకులు, సిద్దులు,ఉప్ప సర్పంచ్ రమేష్, బందారం ప్రెసిడెంట్ వెంకట్, తిమ్మారెడ్డి పల్లి ప్రెసిడెంట్ బ్రహ్మం, నాగరాజు, మిద్దె సురేష్, ర్యగాళ్ల రాజు,రేపాక రాజు, కొలుపులగంగాధార్,వార్డ్ నరేశ్,భాస్కర్,రాజశేఖర్, మల్లేశం,భాను, వివిధ గ్రామాల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## టిడిపి విజయోత్సవ ర్యాలీలో పాల్గొన్న నియోజకవర్గ నాయకులు.



అక్షర విజేత బోనకల్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా, ఉమ్మడి రాష్ట్ర నాలుగో ముఖ్యమంత్రిగా అత్యంత మెజార్టీతో గెలిచిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు తొలిసారి హైదరాబాద్ విచ్చేసిన సందర్భంగా ఆదివారం చంద్రబాబు నాయుడు నివాసం నుండి ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ వరకు జరిగిన భారీ ర్యాలీలో తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామనాథంతోపాటు మధిర నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. చంద్రబాబు నాయుడు కు నివాసం వద్ద డాక్టర్ రామనాధం పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలపడం జరిగినది. పూల బొకే ను అందించిన రామనాథం ను ట్రస్ట్ భవన్ కి రావలసిందిగా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ఆహ్వానించారు అనంతరం ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్లో జరిగిన కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లాది హనుమంతరావు బోనకల్,మధిర మండల అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, మార్నిడు పుల్లారావు, రాష్ట్ర తెలుగు యువత నాయకులు యలమంచిలి శివ,మధిర ఐటీడీపీ ఇన్చార్జి అనుమోలు సతీష్,యడ్లపల్లి వరుణ్, ముదిగొండ మండల అధ్యక్షుడు కనపర్తి వీరబాబు, బోనకల్ ఐటీడీపీ నాయకులు వట్టి కొండ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## వలస కూలీల పిల్లలందరూ బడికి వచ్చి చదువుకోవాలి

### అంకిత ఫౌండేషన్ వికారాబాద్ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్




అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
వలస కూలీల పిల్లలందరూ ప్రతిరోజు బడికి వచ్చి చదువుకోవాలని అంకిత ఫౌండేషన్ వికారాబాద్ డివిజన్ ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్ అన్నారు.సోమవారం వికారాబాద్ మండల పరిధిలోని కొటాలగూడ ప్రాథమిక పాఠశాలలో 94 మంది విద్యార్థులకు అంకిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, మాట్స్ , చెప్పులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పేద తల్లిదండ్రులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వలన వారు పిల్లల చదువులు ఆర్థిక ఇబ్బందులతో మధ్యలోనే మానివేయడం జరుగుతుందని ,అలాంటి పిల్లలను గుర్తించి , మోటివేషన్ చేసి తిరిగి బడులకు ప్రతిరోజు వెళ్లే విధంగా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక వలస కూలి , భవన నిర్మాణ కార్మికులు ఈ శ్రమ్ కార్డులు, లేబర్ కార్డు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టిందని వాటిని లబ్ధి పొందాలి అంటే ఈ శ్రమ్ కార్డు ,లేబర్ కార్డు తప్పనిసరి అవసరమని తెలిపారు.పది సంవత్సరాల లోపు ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు ప్రతి ఒక్కరూ సుకన్య సమృద్ధి యోజనలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్ రెడ్డి, అంకిత ఫౌండేషన్ వికారాబాద్ మండల కోఆర్డినేటర్ బి సంజీవరావు, అంగన్వాడి టీచర్లు, ఎస్ఎంసి కమిటీ సభ్యులు, డ్వాక్రా మహిళలు ,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## కొత్త సార్సాల గ్రామ పంచాయతీలో వన మహోత్సవం




అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధి
కాగజ్ నగర్ మండలం కొత్త సార్సాల గ్రామ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన మహోత్సవంలో భాగంగా సోమవారం మెయిన్ రోడ్ కు ఇరువైపులా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ శాంతి ప్రియ, పంచాయతీ సేకరేటరీ మహేష్, మాజీ సర్పంచ్ పుల్ల ఆశోక్, ఫీల్డ్ అసిస్టెంట్ కే వైకుంఠం, గ్రామస్తులు పాల్గొన్నారు.

## హెడ్ క్వార్టర్ జీలుగుమిల్లిలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుక



అక్షర విజేత జీలుగుమిల్లి
ఏలూరు జిల్లా పోలవరం నియోజకవర్గం జీలుగుమిల్లి మండల కేంద్రంలో స్వర్గీయ డాక్టర్ వై.ఎస్ రాజశేఖరరెడ్డి 75 వ జయంతి సందర్భంగా వై.ఎస్.ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి జోహార్ వై.ఎస్.ఆర్ అంటూ నినాదాలు చేశారు.తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పళ్ళు,బ్రెడ్ లు పంచిపెట్టారు.ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ సందా ప్రసాద్,జెడ్పిటిసి మల్లం వసంత్, ఎంపిపి కోర్స పొసమ్మ,వైస్ ఎంపిపి సోమగాని శ్రీను,బొదా శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ లు చిర్రి జగదాంబ,కోర్స వెంకటలక్ష్మి,ఎంపిటిసి సున్నం సురేష్,మొడియం వెంకటలక్ష్మి,చిట్టిబొమ్మ శ్రీను,తగరం రాంబాబు,ఉప్పల రాంపండు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి..



అక్షర విజేత ఎర్రవల్లి మండలం
గ్రామాలలో పార్టీని బలోపేతం చేయాలి.ఎర్రవల్లి మండల కేంద్రంలో బీఎస్పీ సమీక్ష పాల్గొన్న జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు

బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు,కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు పిలుపునిచ్చారు. సోమవారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. గ్రామాలలో పార్టీని బలోపేతం చేయాలని సందర్భంగా పార్టీ కార్యకర్తలకు సూచించారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలలో ఉన్న ప్రతి గ్రామంలో స్థానిక సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, ఎంపీపీ, ఎన్నికలలో నీలి జెండా ఎగురవేసే విధంగా పార్టీని బలోపేతం చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఎప్పుడు వచ్చినా పోటీ చేసే విధంగా కార్యకర్తలను సన్నద్ధం చేయాలన్నారు. గ్రామాలలో ప్రజలకు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, పూలే సిద్ధాంతలతోపాటు పార్టీ సిద్ధాంతాలను కూడా బోధించాలన్నారు. ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంత అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చేతనవంతం చేయాలన్నారు. ఒక మనిషికి ఒక ఓటు.. ఒక ఓటుకు ఒకే విలువ.. అనే సూత్రాన్ని ప్రజలకు విడమర్చి చెప్పాలన్నారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి పార్టీ పటిష్టత కొరకు పాటు పాడాలని నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, అల్లంపూర్ యామని సుంకన్న, గద్వాల నియోజకవర్గ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసి పార్టీ పటిష్టత కొరకు పాటు పాడాలని నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మణికుమార్, అల్లంపూర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు యామని సుంకన్న, గద్వాల నియోజకవర్గ ఉపాధ్యక్షులు సవరన్న,మల్దకల్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్, పార్టీ నాయకులు మోహన్ రాజ్, ధర్మవరం రాముడు ఇతరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం జూలై 9,2024
హైదరాబాద్

## కొమురవెల్లి మండల కేంద్రంలో వైఎస్ఆర్ జయంతి



అక్షర విజేత, కొమురవెల్లి: వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు సోమవారం రోజున ఘనంగా జరుపుకోవడం జరిగింది. దీని తదనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ వారిని స్మరించుకుంటూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ 14వ ముఖ్యమంత్రి అని వారు ప్రజల కోసం ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనుడు అని అదే విధంగా మహిళలకు పావలా వడ్డీ రుణాలు పథకం కానీ, ఆరోగ్య బీమా పథకం కానీ, సబ్సిడీ బియ్యం కానీ, జల యజ్ఞం లాంటి మరెన్నో పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేసుకొవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సార్ల లింగం, చెరుకు రమణారెడ్డి, జనగాం శ్రీకాంత్, మల్లం బాలయ్య, బ్రాహ్మణపల్లి చంద్రం, శ్రీనాథ్ రెడ్డి, చింతల రమేష్, ఎంకి కనకయ్య, రమేష్, ఏర్పుల రాజు, పుట్ట రమేష్, ఏదుల గణేష్, ములుగు బ్రది రాజు, బుడిగే అనిల్ గౌడ్, బుడిగే బిక్షపతి, బచ్చల కొండల్, దండు చంద్రం, అందె వీరేశం, ఉప్పల వంశీ, గణేష్, గౌదల నవీన్, ముత్యం ఆంజనేయులు, కిరణ్, సార్ల కనకయ్య, మల్లేశం, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 1లక్ష 10వేలు రూపాయల ఎల్ ఓ సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు కె.టి దొడ్డి మండలం పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన వి.రాజు సన్నాఫ్ మచన్నకు మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు అయిన 1లక్ష 10వేలు రూపాయలు ఎల్ ఓ సి లెటర్ ను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డిచేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేఖర్ రెడ్డి, రాజేష్, తిమ్మారెడ్డి, శేఖర్ రెడ్డి, పవన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైలు టైంకు బస్సు సౌకర్యం...




అక్షర విజేత గద్వాల్ బ్యూరో
గద్వాల నుంచి రైళ్ల రాకపోకల సమయానికి అనుకూలంగా ప్రతిరోజు అయిజ పట్టణం నుండి గద్వాల్ రైల్వేస్టేషన్ వరకు రైళ్ళ రాకపోకల నిర్ణీత సమయానికి ఆర్ టి సి. బస్ ల సేవలను రైల్వేస్టేషన్ ప్రాంగణం వరకు ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులు నడపడం జరిగిందని డిపో మేనేజర్ భాగ్యలక్ష్మి తెలిపారుఅయిజ, మల్దకల్ మండల ప్రయాణికుల వినతి మేరకు ఈ అవకాశం కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు.రైలు సమయానికి బస్సు సౌకర్యం కల్పించడం పట్ల ప్రయాణికులు గద్వాల్ డిపోమేనేజర్ కు అభినందనలు తెలిపారుగద్వాల నుంచి రైళ్ల రాకపోకల సమయానికి అనుకూలంగా ప్రతిరోజు అయిజ పట్టణం నుండి గద్వాల్ రైల్వేస్టేషన్ వరకు రైళ్ళ రాకపోకల నిర్ణీత సమయానికి ఆర్ టి సి. బస్ ల సేవలను రైల్వేస్టేషన్ ప్రాంగణం వరకు ప్రయాణికుల సౌకర్యార్థం బస్సులు నడపడం జరిగిందని డిపో మేనేజర్ భాగ్యలక్ష్మి తెలిపారుఅయిజ, మల్దకల్ మండల ప్రయాణికుల వినతి మేరకు ఈ అవకాశం కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు.రైలు సమయానికి బస్సు సౌకర్యం కల్పించడం పట్ల ప్రయాణికులు గద్వాల్ డిపోమేనేజర్ కు అభినందనలు తెలిపారు
ఈ అవకాశం కల్పించడం జరిగిందని ఆమె తెలిపారు.రైలు సమయానికి బస్సు సౌకర్యం కల్పించడం పట్ల ప్రయాణికులు గద్వాల్ డిపోమేనేజర్ కు అభినందనలు తెలిపారు

# ఘనంగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి వేడుకలు

అక్షరవిజేత,దుబ్బాక :
సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలోని సీఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు కలిసి దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వారు చేసినటువంటి.. సంక్షేమ పథకాల గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి గుర్తు చేసుకోన్నారు. తదుపరి దుబ్బాక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక మున్సిపల్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ వైస్ చేర్మెన్ కాల్వ నరేష్,కాంగ్రెస్ పార్టీ దుబ్బాక మండల అధ్యక్షులు కొంగరా రవీందర్, మున్సిపల్ అధ్యక్షులు యేసురెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉషాంగారి రాజిరెడ్డి, తునికి సురేష్, గోపి, వెంకటేష్, రామ్ చెంద్ర రెడ్డి,ఆకుల దేవేందర్, సాల్కమ్ మల్లేశం యాదవ్,సాయి తేజ గౌడ్ రమేష్ గౌడ్,మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైలంలో శ్రావణమాస ఏర్పాట్లపై సమీక్షా సమావేశం

అక్షరవిజేత, శ్రీశైలం :
శ్రీశైల దేవస్థానం శ్రావశుద్ధ పాడ్యమి, ఆగస్టు 5వ తేదీ నుంచి సెప్టెంబరు 3 శ్రావణమాస అమావాస్య వరకు శ్రావణ మాసోత్సవాలు నిర్వహింపబడనున్నాయి.
ఈ ఉత్సవ ఏర్పాట్లకు సంబంధించి కార్యనిర్వహణాధికారి సోమవారం పరిపాలనా కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారివారు మాట్లాడుతూ శ్రావణమాసములో ముఖ్యంగా శ్రావణ సోమవారాలు, శ్రావణపౌర్ణమి, వరలక్ష్మీవ్రతం, శుద్ధ మరియు బహుళ ఏకాదశి రోజులు, శ్రావణమాసశివరాత్రి మరియు ప్రభుత్వ సెలవురోజులలో తెలుగు రాష్ట్రాల నుంచేకాకుండా కర్ణాటక, మహారాష్ట్రల నుంచి మరియు పలు ఉత్తరాది రాష్ట్రాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రాన్నిసందర్శిస్తారన్నారు. భక్తులరద్దీని దృష్టిలో ఉంచుకుని అన్ని విభాగాల వారు కూడా ముందస్తుగా ఆయా ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా భక్తులందరికీ కూడా సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకుగాను అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆలయ విభాగాన్ని ఆదేశించారు. శ్రావణమాసంలో అయిదు రోజులపాటు అనగా ఆగస్టు 15 శ్రావణ శుద్ధ దశమి నుంచి శ్రావణపౌర్ణమి 19 వరకు భక్తులకు శ్రీస్వామివారి అలంకారదర్శనం మాత్రమే కల్పించాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది. ఈ అయిదు రోజులలో శ్రీస్వామివారి స్పర్శదర్శనానికి అవకాశం ఉండదు. ఏకాదశి, వరలక్ష్మీ వ్రతం, శ్రావణపౌర్ణమి మొదలైన పర్వదినాల కారణంగా ఈ రోజులలో భక్తులు అధికసంఖ్యలో ఆలయాన్ని సందర్శిస్తారు. భక్తుల రద్దీ కారణంగా శ్రావణశనివారాలు, శ్రావణ ఆదివారాలు, శ్రావణసోమవారాలు, స్వాతంత్ర్య దినోత్సవం, వరలక్ష్మీవ్రతం, శ్రావణపౌర్ణమి మొదలైన రోజులలో మొత్తం 16 రోజులపాటు గర్భాలయ అభిషేకాలు మరియు సామూహిక అభిషేకాలు, ఆర్జిత కుంకుమార్చనలు, పూర్తిగా నిలుపుదల చేయబడుతాయి. అబిషేకాలు నిలుపుదల చేసిన నిర్దిష్టరోజులలో ఆగస్టు 15 నుంచి 19 వరకు అనగా అయిదురోజులు మినహా రోజుకు నాలుగు విడుతలుగా స్వామివార్ల స్పర్శ దర్శనం కల్పించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉభయ దేవాలయాల ప్రధానార్చకులు, అధ్యాపక, సీనియర్ వేదపండితులు, అన్ని విభాగాల యూనిట్





అధికారులు, పర్యవేక్షకులు, ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# మచ్చలేని మహానేత వైఎస్అర్

అక్షర విజేత, దుబ్బాక
అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ దివంగత మహా నేత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి మహోత్సవ వేడుకలు అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ మచ్చలేని మహానేత వైఎస్అర్ అని కొనియాడారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆనాడు రైతుల కష్టాలను గుర్తించి తొలి సంతకం ఉచిత విద్యుత్ పైన డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి సంతకం చేశారని తెలిపారు. రైతులు తాము పండించిన పంటలను అమ్ముకోవడానికి దళారుల చేతిలో నష్టపోతున్నారని రైతులకు మేలు జరగాలని పండించిన పంటకు మద్దతు ధరతో పాటు గ్రామాలలోనే ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కె దక్కుతుందని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా నిరీక్షించిన పేదలకు రేషన్ కార్డులు, అలాగే పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా కార్పొరేట్ ఆసుపత్రిలో ఐదు లక్షల వరకు ఉచిత వైద్యం అలాగే 108 మరియు 104 వాహనాలను ప్రారంభించి పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పనిచేశారని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి గ్రామంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డి దే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్బర్ పేట భూంపల్లి తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాలా గౌడ్, బేగంపేట తాజా మాజీ సర్పంచ్ అనసూయ ప్రతాప్, మాజీ టెలికాం రోడ్ నెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు ముత్తంగి భూమయ్య,




మహిళా మండల అధ్యక్షురాలు కూతురి సుమలత, మండల సేవా దళ్ అధ్యక్షుడు పాతూరి భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, బాల్తే వెంకటేశం, అక్బర్ పేట గ్రామ అధ్యక్షుడు కూతురి చందు,భూంపల్లి గ్రామ అధ్యక్షుడు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, తాళ్లపల్లి గ్రామ అధ్యక్షుడు వేల్పుల యాదగిరి ముదిరాజ్, చిట్టాపూర్ గ్రామ అధ్యక్షుడు తీగల స్వామి గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షేర్ పల్లి స్వామి, పార యాదగిరి, కడవెరుగు స్వామి, గడ్డం యాదగిరి, సిద్ధిని రాజు, నగరం నారా గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# వన మహోత్సవ కార్యక్రమం...మొక్కలు నాటిన ఎమ్మెల్యే, కలెక్టర్...

అక్షర విజేత /మరికల్ /ధన్వాడ:
మరికల్: నారాయణపేట మండలం నూతన మెడికల్ కళాశాల ఆవరణలో కలెక్టర్ సిక్తా పట్నాయక్ తో కలిసి ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం మొక్కలు నాటారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రజలు చెట్లు పెంచాలని ప్రజలను కోరారు. సకాలంలో వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో దోహదపడతాయని, స్వచ్ఛమైన గాలి అందుతుందని ప్రతి ఒక్కరూ విధిగా ఒక చెట్టును నాటి దానిని సంరక్షించాలని వారు పర్యావరణ పరిరక్షణకు ప్రజలు చెట్లు పెంచాలని ప్రజలను కోరారు. సకాలంలో వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో దోహదపడతాయని, స్వచ్ఛమైన గాలి అందుతుందనిసకాలంలో వర్షాలు పడేందుకు చెట్లు ఎంతగానో దోహదపడతాయని, స్వచ్ఛమైన గాలి అందుతుందని ప్రతి ఒక్కరూ విధిగా ఒక చెట్టును నాటి దానిని సంరక్షించాలని వారు అన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కొమురవెల్లి తహసిల్దార్ కి వినతి



అక్షర విజేత, కొమురవెల్లి:
కొమురవెల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ, ఎకరానికి 15 వేల రైతు భరోస, రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, రైతు పండించే పంటలకు ఫసల్ బీమా హామీలపై స్థానిక ఎమ్మార్వో లక్ష్మీ నారాయణ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎక్కల దేవి మధు యాదవ్ ఆధ్వర్యంలో కిసాన్ మోర్చా నాయకులు బచ్చల చంద్రం, నరెడ్ల నరేందర్ రెడ్డి సీనియర్ నాయకులు గుర్రాల రాములు, కటకం అమర్ మండల ఉపాధ్యక్షులు బ్రాహ్మణులపల్లి బాబు, మండల యువ మోర్చా అధ్యక్షులు సానాది కర్ణాకర్, బూత్ అధ్యక్షులు చల్ల రమణారెడ్డి, స్వాములపల్లి శ్రీనివాస చారి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ జయంతి వేడుకలు



అక్షరవిజేత,బచ్చనపేట :
కొడవటూరు గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యం లో కొడవటూర్ గ్రామ బస్టాండ్ వద్ద వైయస్సార్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. మహా నేత ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు,కార్యకర్తలు, డా.వైయస్సార్ అభిమానులు పాల్గొనడం జరిగింది.

## .ఉద్యోగ పదవీ విరమణ మహోత్సవంలో పాల్గొన్న ఎంఐఎం పార్టీ అధ్యక్షులు మున్న భాష..




అక్షర విజేత గద్వాల్ బ్యూరో
పదవీ విరమణ చేస్తున్న మిత్రుడికి సన్మానం చేసి మిగతా జీవితం ప్రశాంతంగా దేవుని జ్ఞాపకాలలో గడపాలని తమ పిల్లా పాపలతో సంతోషంగా నిండు నూరేళ్లు జీవించాలని కోరుకుంటూ తమ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు..

## వ్యక్తి అదృశ్యం -కేసు నమోదు



అక్షర విజేత, దుబ్బాక
దుబ్బాక మండలంలోని ఆకారం గ్రామానికి చెందిన భాస్కర్ అనే వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్సై గంగారాజు తెలిపారు . ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 7 న మధ్యాహ్నం కట్టెలు తెస్తానని వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. అప్పటినుంచి అతడ్ని వెతుకుతున్నా ఆచూకీ లభించకపోవడంతో అయన భార్య మొలంగూరి శృతి పోలీసులకు ఫిర్యాదు చేశారు . ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



అక్షర విజేత మునగాల
మండల కేంద్రంలోని ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం వైఎస్ఆర్ గారికి ఘనంగా జయంతి వేడుకలు జరిగినాయి ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి గారు మరియు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి అనంతరం కేక్ కట్ చేసి పేదలకు పంచిపెట్టారు అనంతరం మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూఉమ్మడి రాష్ట్రంలో మహా పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని రెండుసార్లు అధికారంలోనికి తీసుకువచ్చి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణ మాఫీ చేసి రైతులకు ఉచిత విద్య అందించి బీదవారికి ఆరోగ్యశ్రీ 108 సౌకర్యాలు అందుబాటులోకి తెచ్చి జనం గుండెల్లో నిలిచిపోయిన ప్రియతమ నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొని ఆడారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్లపాడు శ్రీనివాస్ నరేందర్ రెడ్డి కోటేశ్వరరావు రషీద్ కొమ్ము ఈదరావ్ కాసర్ల బోస్ వెంకట్ మండవ శ్రీనివాస్ గౌడ్ గండు అంజయ్య చింతకాయల శ్రీనివాస్ వాసా శ్రీను కిషోర్ సెట్టిగిరి ఎల్ శ్రీను చిన్న తదితరులు పాల్గొని విజయవంతం చేశారు

## పదవులు తాత్కాలికం.. సేవ చేయడమే శాశ్వతం - మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి



అక్షర విజేత కోట్ పల్లి:
రాజకీయ నాయకులకు పదవులు తాత్కాలికంగా ఉంటాయని, ప్రజలకు సేవ చేయడమే శాశ్వతంగా గుర్తుండిపోయేలా ఉంటుందని మాజీ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ పాలకవర్గం పదవి కాలం పూర్తి కావడంతో సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ నాయకులు నిత్యం ప్రజల్లో ఉండి సేవ చేస్తేనేభవిష్యత్తులో మంచి అవకాశాలు వస్తాయి అన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఉమాదేవి ఎంపిటిసిలు బందెయ్య మహేష్ గౌడ్ నరసింహారెడ్డి వీణ అంబికా ఎంపీడీవో డానిల్ నరసింహారెడ్డి వీణ అంబికలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వానికి గీటురాయి: ప్రత్తిపాటి

### ప్రత్తిపాటిని కలిసిన రాజకీయేతర ఐకాస ప్రతినిధులు, ఆర్టీసీ అధికారులు



అక్షర విజేత చిలకలూరిపేట
రాష్ట్రంలో ప్రజల సమస్యల పరిష్కారమే తమ కూటమి ప్రభుత్వం గీటురాయి పెట్టుకుని పని చేస్తోందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ సీనియర్ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు. ప్రధాన ప్రతిపక్షం ఉనికేలేకుండా పోయిన తరుణంలో ఆ బాధ్యత కూడా తమ భుజస్కంధాలపై నే వేసుకుని ప్రజల గరిష్ఠసంతృప్త స్థాయిలే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు యంత్రాంగాన్ని పరుగులు తీయిస్తున్నారన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల మేరకు రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అందించడంతో పాటు నియోజవర్గాల్లో స్థానిక అవసరాల మేరకు ఎమ్మెల్యేలంతా కృషి చేస్తున్నామని తెలిపారు ఆయన. సోమవారం చిలకలూరిపేట రాజకీయేతర ఐకాస ఆధ్వర్యంలో ప్రజా మేనిఫెస్టో కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు ప్రత్తిపాటి పుల్లారావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం 10 అంశాలతో రూపొందించిన ప్రజా మేనిఫెస్టో వినతిపత్రాన్ని రాజకీయేతర ఐకాస కన్వీనర్ భానుప్రసాద్, తదితరులు ప్రత్తిపాటికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ప్రత్తిపాటి వారు సూచించిన అంశాలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రజాప్రభుత్వం స్ఫూర్తే అది అని సమస్యల పరిష్కారంపై వారికి భరోసా ఇచ్చారు. ప్రజా మ్యాని ఫెస్టోలోని పది అంశాలు 1) మంచినీటి సమస్యకు పరిష్కారం, 2) ప్రాంతీయ ఆస్పత్రిలో వెంటిలే టర్ ఆంబులెన్స్, బ్లడ్‌బ్యాంక్, 3) పట్టణంలో ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు, 4) పార్కింగ్ ప్లేస్ ఏర్పాటు, 5) పట్టణంలో బస్సు షెల్టర్స్ నిర్మాణం, 6) స్మశాన వాటిక సమీపంలో 2గదుల నిర్మా ణం, 7) కోర్టు భవనాలకు స్థలం, 8) పట్టణంలోని ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్స్, 9) పట్టణంలో వాకింగ్ ట్రాక్స్, 10) ఫ్లెక్సీల నియంత్రణ గురించి వారు అడిగారన్న ప్రత్తిపాటి అన్నిం టినీ సానుకూలంగా పరిశీలిస్తామని హామీఇచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే స్పందనతో ఐకాస ప్రతినిధులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా చిలకలూరిపేట కు చెందిన ఆర్టీసీ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కూడా ప్రత్తిపాటిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. వారితో మాట్లాడుతూ ఆర్టీసీ అభివృద్ధి, సిబ్బంది సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తా మని చెప్పారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజా ప్రేమికుడు మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించిన గద్వాల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు.




అక్షర విజేత గద్వాల్ బ్యూరో
వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా గద్వాల్ పట్టణం లో వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రతినిధి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ అన్న గద్వాల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇసాక్ వేణుగోపాల్ నల్ల రెడ్డి వెంకట్రాం రెడ్డి,బాబర్ నాగిరెడ్డి, మురళీ, కోటేశ్,సురేష్, శుకూర్, సంగల నర్సింలు,షేక్ జవాలర్, దినేష్,కోఫాయత్, నందు, గోవిందు,లక్ష్మణ్,కౌసర్, రమేష్,కుర్మన్న,ఇలియాస్,సత్యం, ధర్మ నాయుడు, రిజ్వాన్, చాంద్, ఫైయాజ్,శ్రీను,నవీద్,అసాద్ ఉల్ల,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మృతుడు కుటుంబ సభ్యులను పరామర్శించిన...



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
జోగులాంబ గద్వాల్ జిల్లా మాజీ మార్కెట్ యాడ్ చైర్ పర్సన్ శ్రీమతి. లక్ష్మి దేవమ్మ జోగులాంబ గద్వాల్ జిల్లా ధరూర్ మండలం బూరెడ్డి పల్లి గ్రామం లో రాజశేఖర్ రెడ్డి చనిపోవడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న బండ్ల లక్ష్మీ దేవమ్మ ప్రభుత్వ హాస్పిటల్ కి వెళ్లి కుటుంబ సభ్యులనుఓదార్చారు... వీరి వెంట బండ్ల వేంకటేశ్వర్ రెడ్డి ర్యాలంపాడు నరేందర్ రెడ్డి గ్రామస్తులు ఉన్నారు....

## జూపల్లి లో వికలాంగులకు వీల్ చైర్స్ పంపిణీ సత్యహరిచంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో



అక్షరవిజేత,చారకొండ:
చారకొండ మండలం జూపల్లి గ్రామంలో సత్య చంద్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి రాములు యాదవ్ వికలాంగులు జంతుక దేవమ్మ,అరికంటి బొందయ్య లకు వీల్ చైర్లు పంపించేయడం జరిగింది.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతోమంది వికలాంగులకు,వృద్ధులకు,ఆపదలో ఉన్న వారికి సేవా దృక్పదంతో మండలంలోని గ్రామాలలో సేవ చేస్తుందని,సత్య హరిచంద్ర ఫౌండేషన్ సేవ సహకారం మీకు తోడుండాలని అన్నారు .కార్యక్రమంలో అంకిల రామస్వామి ,ఎస్పీ పరశురాములు, ప్రశాంత్,అంకిళ్ల భాస్కర్, రాములమ్మ,బండ్ల పెద్దమ్మ, బాలమ్మ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం జూలై 9,2024
హైదరాబాద్



## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు...



అక్షర విజేత, పెద్ద శంకరంపేట్:
నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్దశంకరంపేట లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాయిని మధుసూదన్,రాష్ట్ర ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జనార్ధన్,సంగమేష్ సేట్, సత్యనారాయణ రావు,పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి,గోవింద్ రావు,సుభాష్ గౌడ్,వసీం భాయ్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భాను గౌడ్,జహంగీర్,విఠల్ రెడ్డి,కుమార్, శ్రీనివాస్,వెంకట్ రావు,సాయిలు,అశోక్ రావు,రవి తదితరులు పాల్గొన్నారు.

## బాలానగర్ మండలం నందారం గ్రామానికి 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు.

అక్షర విజేత బాలనగర్ మండలం
జడ్చర్ల నియోజవర్గనికి గతంలో ఎప్పుడూ లేని విధంగా ఏకకాలంలో ఆరు 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్లు మంజురు. అందులో నందారం గ్రామానికి మంజూరు అయినందుకు సంతోషిస్తున్నాము. కావున జడ్చర్ల శాసనసభ్యులు . జనంపల్లి అనిరుధ్ రెడ్డి . నందారం గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు

## గద్వాల ఎమ్మెల్యే ని సన్మానించిన నాయకులు, కార్యకర్తలు



అక్షర విజేత గద్వాల్ బ్యూరో
గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ చేరిన సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి . , వివిధ మండలంలోని పలు గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటరామిరెడ్డి, డివై రామన్న, వెంకన్న గౌడ్, కృష్ణ , శేఖర్ రెడ్డి రాజేష్ తిమ్మారెడ్డి శేఖర్ రెడ్డి,ఆలీ, సురేష్ శ్రీనివాస్ రెడ్డి పవన్ రెడ్డి, ఆనంద్, నర్సింహులు నాయకులు ,కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రారంభం...

**-ప్రారంభించిన పాలమూరు ఎంపీ డీకే అరుణ, పేట ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి..**



అక్షర విజేత /మరికల్/ ధన్వాడ:
నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో పసుపుల గ్రామం వద్ద 3 కోట్ల 35 లక్షల వ్యయంతో నిర్మించినటువంటి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఎంపీ డీకే. అరుణ, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నిక రెడ్డి సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ విషయమై వారు మాట్లాడుతూ అందరూ గర్వపడేలా ఆడపిల్లలు చదువులో రాణించాలని, మగవారితో సమానంగా అన్ని రంగాలలో అందరూ గర్వపడేలా ఆడపిల్లలు చదువులో రాణించాలని, మగవారితో సమానంగా అన్ని రంగాలలో ముందు ఉండాలని వారు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మరియు ఉన్నత అధికారులు, మరికల్,మండల, పసుపుల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# కాలనీ పోకుండా చూడాలి. బాధితులను ఆర్థికంగా ఆదుకోవాలి.

**రామయంపేట ప్రజావాణి కార్యక్రమంలో తహసిల్దార్ రజిని కుమారికి వినతిపత్రం అందజేసిన మాజీ ఎంపిటిసి నాగులు.**



అక్షర విజేత. రామయంపేట
మెదక్ నుండి అమాయంపేట వరకు నిర్మిస్తున్న రోడ్డులో తొనిగండ్ల గ్రామం బీసీ కాలనీ కి చెందిన వారి ఇల్లు రోడ్డులో పోకుండ ఆపడం గురించి తమరితో మల్లన్న గారి నాగులు మాజీ ఎంపీటీసీ సభ్యుడు తొనిగండ్ల గ్రామం మెదక్ నుండి రామాయంపేట వరకు నిర్మిస్తున్న రోడ్డు నిర్మాణంలో మా గ్రామానికి చెందిన వెనుకబడిన తరగతుల కులానికి చెందిన 16 మంది వ్యక్తుల ఇండ్లు రోడ్డు నిర్మాణంలో తొలగించబడతాయని ఇంటి యజమానులకు నిర్మాణ కంపెనీ వారు అధికారులు నోటీసులు ఇవ్వడం జరిగింది మా యొక్క మనవి ఏంటంటే రోడ్డు నిర్మిస్తున్న సంస్థకు అధికారులకు మా యొక్క సూచన ఎక్కడైతే ఇల్లు కూల్చాల్సి వస్తదో అక్కడ రోడ్డుకు ఎడమవైపు ఖాళీ స్థలం ఉన్నందున రోడ్డు అలైన్మెంట్ను ఎడమవైపుకు షిఫ్ట్ చేసి బాధితులను కాపాడాలని బాధితులందరూ కూడా బీదవారైనందున తమరిని వేడుకుంటున్నాము ఇలా రోడ్ అలైన్మెంట్ ఎడమవైపుకు మార్చినట్టు అయితే స్మశాన వాటిక నుండి గ్రామ ఎంట్రన్స్ లోకి వెళ్లే వరకు రోడ్డు కూడా ఎలాంటి వంకరలు లేకుండా స్ట్రెయిట్ గా నిర్మించే అవకాశం ఉన్నది. మా పేదల యందు దయ తలచి తమరు మోకా మీదికి వచ్చి పరిశీలించి మా పేదవారికి తగిన న్యాయం చేస్తారని భావిస్తూ తమరిని కోరుతున్నాము రోడ్డు నిర్మాణంలో ఇల్లు కోల్పోతున్న వారి వివరాలు. బోయిని రాజమణి భర్త మల్లయ్య, చాకలిఆంజనేయులు తండ్రి కిష్టయ్య, చాకలి నరసింహులు తండ్రి కిష్టయ్య,పిట్ల కమలవ్వభర్త నారాయణ, పిట్ల నర్సవ భర్త శంకరయ్య,కట్లే నాగయ్య తండ్రి బలరాం,కయ్య సిద్ధ రాములు తండ్రి తండ్రి పోచయ్య, మైసం గల అనిల్ తండ్రి పెంటయ్య,పోచయ్య తండ్రి బాలయ్య,మైసంగల విక్రమ్ తండ్రి బాలయ్య ,పిట్ల అరుణ భర్త భూపాల్,బీసు ప్రవీణ్ తండ్రి స్వామ.ఆటిగారి ప్రభాకర్ తండ్రి దాసయ్య,.శివరంలు తండ్రి నాగయ్య బాలయ్య తండ్రి పోచయ్య,పుర్ర రాములు తండ్రి ఎల్లయ్య ఇండ్లకు సంబంధించి కలెక్టర్ తో మాట్లాడి వీరిని కాపాడాలని మాజీ ఎంపీటీసీ సభ్యుడు నాగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకరయ్య ఆమెను కోరారు.

# జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని అయిజ పట్టణం మరియు అయిజ మండలానికి గ్రామీణ ప్రాంత లివిద్యార్థి, విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహ సముదాయాలు మంజూరు చేయాలని ప్రజావాణిలో కలెక్టర్ బి ఎం సంతోష్ కి వినతి





అక్షర విజేత గద్వాల్ బ్యూరో
పత్రం ఇచ్చిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి
ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ అయిజ పట్టణంలో రెండు ప్రైవేటు బి ఈడి కళాశాలలు రెండు ప్రైవేటు డిగ్రీ కళాశాలలో రెండు ప్రైవేటు ఐటిఐ కళాశాలలో ఒక ప్రభుత్వ జూనియర్ కళాశాల మూడు ప్రైవేటు జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఈ కళాశాలలో సుమారు 2000 మంది విద్యార్థులు అయిజ పట్టణానికి ఉన్నత విద్యను అభ్యసించడానికి ప్రతి రోజు వస్తున్నారు..చాలామంది విద్యార్థిని విద్యార్థులు వివిధ కోర్సులలో ఉన్నత విద్యను ఆకర్షించడం కోసం దూర ప్రాంతాల నుంచి హైదపటానికి రావడం అదేవిధంగా డిగ్రీ బిఈడి వంటి కోర్సులు ఆన్లైన్లో కౌన్సిలింగ్ సీట్లు అలర్ట్ కావడం వలన వస్తున్నారు కాబట్టి అయిజ పట్టణంలో ఉన్నత విద్యను పైశించడానికి వచ్చే విద్యార్థులకు గృహ సముదాయం హాస్టల్స్ గతంలో మండల పరిషత్ సర్వసభ సమావేశంలో ప్రత్యేక తీర్మానం చేయడం జరిగింది కావున ఉన్నత విద్య ప్రోత్సహించడంలో భాగంగా బాల బాలికలకు వేరువేరుగా గృహ వసతి గృహ సముదాయములు ఏర్పాటు చేయాలని అలాగే ఇంటర్ డిగ్రీ విద్యార్థుల కోసం ప్రభుత్వ వసతి గృహ సముదాయంలో మంజూరు చేయాలని అయిజ పట్టణ ,మండలం ప్రజల తరఫున వినతి పత్రం జరిగింది.. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు , జిల్లా బిజెవైఎం అధ్యక్షులు మిర్జాపురం వెంకటేశ్వర రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవా దాస్ ,జిల్లా నాయకులు రజక నరసింహ,మెడికొండ భీంసేన్ రావు వెంకటేష్ యాదవ్, డబ్బిలేటి నరసింహ,ఓంకార్,చంటి ,నరసింహ, తిమ్మన్న తదితరులు హాజరయ్యారు..

# సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## సీజనల్ వ్యాధులపై సమీక్ష సమావేశం నిర్వహించిన మేయర్ మద్దెల లత ప్రేమ్ గౌడ్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి




అక్షరవిజేత,రాజేంద్రనగర్ :
సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని మేయర్ మద్దెల లత ప్రేమ్ గౌడ్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ మండల కేంద్రం బండ్లగూడ జాంగిర్ మున్సిపాలిటీ లో సీజనల్ వ్యాధులపై అధికారులు సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. సోమవారం నాడు ఉదయం 11:00 గంటలకు మేయర్ మద్దెల లత ప్రేమ్ గౌడ్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్ రెడ్డి అధ్యక్షతన ప్రెవేనషన్ ఇస్ బెటర్ థాంక్స్ క్యూర్ అనే తీమ్ తో హిమాయత్ సాగర్ కౌన్సిల్ సమావేశ మందిరం నందు పురపాలక శాఖ మరియు ఆరోగ్య శాఖ అధికారులతో సీజనల్ వ్యాధులపై ( డెంగ్యూ, మలేరియా ) తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్యలపై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ విష జ్వరాలకు దోమలు వాహకాలుగా ఉంటాయని దోమలు పెరగకుండా మునిసిపల్ సిబ్బందితో పాటు ప్రజలు కూడా తగు జాగ్రత్తలు వహించాలని, ప్రజలు చెత్తను రోడ్లపై పడవేయకుండా ఆటోలకు ఇవ్వాలని,రోడ్లపై వేయడం వల్ల అంటు వ్యాదులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అలా చేయొద్దని ప్రజలను కోరారు. డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రతీ డివిజన్లో అవగాహన కార్యక్రమాలు కల్పించి ప్రజలకు చైతన్యం కల్పిస్తామని అన్నారు. కమీషనర్ మాట్లాడుతూ శానిటేషన్ సిబ్బంది ప్రతి రోజు ఎంతో కష్టపడుతూ పరిసరాలను శుభ్రం చేస్తున్నారని, పరిసరాల పరిశుభ్రతే ప్రజలకు శ్రీరామ రక్ష అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ బి. శరత్ చంద్ర,మెడికల్ ఆఫీసర్ డా.పద్మ, ఎస్ యు ఓ శ్రీనివాస్, సిహెచ్ఓ విమల, డా.షర్బుద్దీన్,ఆర్ఓలు, శానిటరీ ఇన్స్పెక్టర్, సీనియర్ మరియు జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, ఏఆన్ఎం లు, శానిటరీ జవాన్లు,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మొదటిసారి ఒకే వేదికపై అత్త కోడళ్ళు

అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ: మరికల్ :మహబూబ్నగర్ ఎంపీ డీకే. అరుణమ్మ ,నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పరిణికా రెడ్డి ఇద్దరు స్వయాన అత్త కోడళ్ళు, మొదటిసారి అత్త కోడళ్ళు ఒకే వేదికపై కూర్చున్నారు. అందుకు మరికల్ మండలం పసుపుల గ్రామంలో సోమవారం జరిగిన కస్తూర్బా గాంధీ పాఠశాల భవన ప్రారంభోత్సవం వేదికగా మారింది. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పోటాపోటీగా ప్రచారం చేసిన ఇద్దరు ఒకే వేదికపై ఉండటంతో వేదికగా మారింది. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పోటాపోటీగా ప్రచారం చేసిన ఇద్దరు ఒకే వేదికపై ఉండటంతో ఇరుపార్టీల నాయకులు మరియు ప్రజలు వారిని ఆసక్తిగా చూశారు.



## మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జన్మదిన వేడుకలు



అక్షర విజేత మందమర్రి
స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు బీ.1. కార్యాలయంలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి సో తూకు సుదర్శన్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సుదర్శన్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఇందిరమ్మ ఇల్లు, ఫీజు రియంబర్స్మెంట్,108 సేవలు అలాగే ఆరోగ్యశ్రీ వంటి పేద ప్రజలకు ప్రవేశపెట్టి న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రజలు నేటికీ మరువలేనివని వైయస్సార్ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కదలి శ్రీనివాస్, ఎండి సుకూర్, జమాల్పురి నర్సోజి,ఆవుల సాయి కృష్ణ,ఏనుగుల బీరయ్య, చేగొండ శంకరయ్య, మూడారపు శేఖర్, సునార్కర్ రాంబాబు,తాడగోని కనకయ్య ,జె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి , షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ...

### -పేట ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణికా రెడ్డి..





అక్షర విజేత/ మరికల్/ ధన్వాడ:
మరికల్ :పేట జిల్లా మరికల్ మండల కేంద్రంలో సోమవారం కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం పేట ఎమ్మెల్యే చిట్యం పర్ణిక రెడ్డి ఆధ్వర్యంలో 57 మంది లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులను ఎప్పటికప్పుడు అందజేస్తున్నామని వారు ప్రజలకు సూచించారు, ఇకపై కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఏ గ్రామం వారికి అదే గ్రామాలలో అందిస్తామని,దీనివల్ల ఆ గ్రామాల్లో ఉండే ప్రజల సమస్యలను తెలుసుకునే విధంగా ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ సునీత, ఆర్ ఐ డి. శ్రీశైలం, సుధాకర్ రెడ్డి, అధికారులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బెలగొంది వీరన్న, జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, జిల్లా ఓబీసీ అధ్యక్షులు గొల్ల కృష్ణయ్య,పట్టణ అధ్యక్షులు, కంచరి హరీష్, కాటికొండ ఆంజనేయులు,వింజమూర్ దామోదర్ రెడ్డి,జంగిడి ఆంజనేయులు,జంగిడి రవి , సత్తన్న,జి.చెన్నయ్య, గోవర్ధన్,రామకృష్ణారెడ్డి, పి. రామకృష్ణ ,శ్రీకాంత్ రెడ్డి, బొంత మొగులయ్య, మహమ్మద్, మంగలి రఘు, పెంట మీది రాఘవేందర్, టైసన్, హనీఫ్, మరికల్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ కార్యకర్తలు



అక్షర విజేత. రామాయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో దివంగత నేత, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్ 75 వ జయంతి సందర్భంగా స్థానిక మెదక్ చౌరస్తాలో వైఎస్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసిన నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేశారని, ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య శ్రీ పథకం అమలు చేశారని, 108 వాహనాన్ని ప్రారంభించిన నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. నిరుపేద విద్యార్థుల కోసం పీస్ రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు విప్లవ కుమార్, సుంకోజ్ దామోదర్, ఎలిశెట్టి అశోక్, బైరం కుమార్, అల్లాడి వెంకటి, బొట్ల బాబు, తదితరులు పాల్గొన్నారు

## నూతన బైపాస్ రోడ్డు వల్ల రామాయంపేట పట్టణానికి ఆర్థికంగా నష్టం.

**పాత బైపాస్ తో ఆర్థిక వనరులు మంట కలిశాయి.**

**పట్టణాన్ని ఆర్థికంగా దెబ్బతీయొద్దని వెంటనే బైపాస్ ను ఆపాలని వినతి పత్రం.**

**ప్రజావాణిలో వినతి పత్రం ఇచ్చిన వ్యాపార, వాణిజ్య సంస్థల నాయకులు.**



అక్షర విజేత.రామయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండలం లో బైపాస్ రోడ్డును రామాయంపేట 44 జాతీయ రహదారి మార్చి ఏర్పాటు చేయడం వల్ల రామాయంపేట మండలం పట్టణం ఇప్పటికే 30 శాతం ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా వ్యాపార వాణిజ్య సంస్థలు దుకాణ సముదాయాలు ఎలాంటి లాభాలు గిరాకీ లేకుండా నష్టపోతున్నాయని సోమవారం రామాయంపేట ప్రజావాణిలో తహసిల్దార్ రజిని కుమారి కి వ్యాపార వాణిజ్య సంస్థ చెందిన పెద్దలు తెలిపారు.మళ్లీ ఇప్పుడు మరో బైపాస్ ను ఎలుక తుర్తి వరకు వేసే ప్రణాళిక ఆపివేయాలని లేకుంటే ఇప్పటివరకు 30 శాతం వ్యాపార వాణిజ్య ఆర్థికంగా నష్టపోయిన రామాయంపేట మండలం పట్టణం కళావిహీనం కావడమే కాకుండా ఆర్థికంగా నిండా మునిగిపోతుందని వారు ఆరోపించారు వెంటనే వెలుకతుర్తి బైపాస్ రోడ్డు ను రామయంపేట పైనుండి పోకుండా ఆపివేయలని వ్యాపారం వాణిజ్య సంస్థలు రైతులు ఎంఆర్ఓకి ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో ఎర్రం నాగరాజు,దోమకొండ శ్రీనివాస్,దోమకొండ రాములు,తోట కిరణ్, ఎనిశెట్టి అశోక్, దోమకొండ వెంకటి, పటేరి రవీందర్, అల్లాడి వెంకటేష్,వినయ్ సాగర్, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్ఫారమ్



అక్షర విజేత, దుబ్బాక
సిద్దిపేట జల్లా దుబ్బాక మండలం తిమ్మాపూర్ గ్రామంలో ఓపెన్ జిమ్ పక్కన ట్రాన్స్ఫారమ్ ప్రమాద కరంగా ఉంది. ఉదయం, సాయంత్రం వేళ ఓపెన్ జిమ్ వద్ద చిన్నారులు, పెద్దలు వ్యాయామం చేయడానికి వస్తుంటారు. అయితే ఓపెన్ జిమ్ పక్కనే ట్రాన్స్ఫారమ్ ముట్టుకుంటే అందేలా ఉంది. ఎలాంటి ప్రాణాపాయం జరగకముందే ట్రాన్స్ఫరం ను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రైతులకు, ప్రజలకు సేవ చేసిన ఘనత వైఎస్ఆర్ కు దక్కుతుంది...

**జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన....పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్**



అక్షరవిజేత, నారాయణఖేడ్ :
నారాయణాఖేడ్ పట్టణంలోని జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్ స్వగృహంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ మహానాయకుడికి నివాళులు అర్పించారు.కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా వైఎస్సార్ రైతాంగానికి, పేదలకు చేసిన సేవలను ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ ,నారాయణాఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ, కౌన్సిలర్ లు వివేకానంద మహేందర్, సద్దాం, హన్మాండ్లు, మనూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్ పటేల్, కల్హేర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోచన్న,మాజీ జడ్పీటీసీ చందర్ నాయాక్, నారాయణాఖేడ్ మండల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ కుమార్, నారాయణాఖేడ్ పట్టణ ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు సాయి దిగ్వాల్, సాయి చరణ్, రషీద్, మోహన యాదవ్, దేవిదష్, నారాయణ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మారుతీ నాయక్, బక్షిరాం నాయక్, శంకర్ నాయక్, సర్దార్ నాయక్, భూపాల్, మోహన యాదవ్,ఫయాజ్, సంగమేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు, కసప్ప,నర్సింలు,మాణిక్యం చారి, విట్టల్ రెడ్డి,గౌష్ చిస్తి,అంజిరెడ్డి మాజీ సర్పంచ్, మనోహర్ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు కల్హేర్ మండల్ అధ్యక్షులు పోచన్న ఆధ్వర్యంలో వైస్సార్ జయంతి వేడుకల్లో పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ కేక్ కాట్ చేయడం జరిగింది.

## శ్రీరాంపూర్ లో జరుగు 28 వ వార్షిక మహాసభలను జయప్రదం చేయండి, బి.ఎం.ఎస్ యూనియన్ . అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య.



అక్షర విజేత మందమర్రి
సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ మందమర్రి యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు పాల్గొని వాల్ పోస్టర్స్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతు, తేది 14.07.2024న శ్రీరాంపూర్ లో జరుగు 28వ వార్షిక మహాసభలకు జయప్రదం చేయండి అని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి బండి సంజయ్ కుమార్ కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి, కొత్త కాపు లక్ష్మారెడ్డి, బొగ్గు పరిశ్రమల ఇంచార్జ్, జె బి సి సి ఎల్. సుధీర్ గురుడే ఏబీకే యం ఎస్. ప్రధాన కార్యదర్శి, ఆశిష్ మూర్తి సీఎంపిఎఫ్ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు, తూర్పు రామ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి తెలంగాణ స్టేట్ బిఎమ్ఎస్, రామ్మోహన్, సంఘటన కార్యదర్శి తెలంగాణ స్టేట్ బిఎంఎస్, మహాసభలను జయప్రదం . చేయండి

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు...



అక్షర విజేత/మరికల్/ ధన్వాడ:
ధన్వాడ: దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జయంతి సందర్భంగా ధన్వాడ మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బస్టాండ్ సమీపంలో వైయస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైయస్సార్ చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శివకుమార్ ,మండల అధ్యక్షులు కావలి నరహరి తో పాటు ధన్వాడ మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,వైఎస్ రాజశేఖర్ రెడ్డి, అభిమానులు,యువకులు, స్త్రీలు,పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
విజేత
మంగళవారం జూలై 9,2024

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 75 వ జన్మదిన వేడుకలు

## రైతులకు ప్రజలకు సేవ చేసిన ఘనత వైయస్ఆర్ కు దక్కుతుంది...

## జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన... కాంగ్రెస్ కార్యకర్తలు.



అక్షర విజేత. రామాయంపేట
మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో దివంగత నేత, స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైయస్ 75 వ జయంతి సందర్భంగా స్థానిక మెదక్ చౌరస్తాలో వైఎస్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతుల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసిన నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేశారని, ప్రజల ఆరోగ్యం దృష్టిలో పెట్టుకొని ఆరోగ్య శ్రీ పథకం అమలు చేశారని, 108 వాహనాన్ని ప్రారంభించిన నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. నిరుపేద విద్యార్థుల కోసం ఫీస్ రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారని ఈ సందర్భంగా కొనియాడారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు విప్లవ కుమార్, సుంకోజ్ దామోదర్, ఎలిశెట్టి అశోక్, బైరం కుమార్, అల్లాడి వెంకటి, బొట్ల బాబు, తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధికి కేరప్ కడియం శ్రీహరి

## ఘనంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు



అక్షరవిజేత,రఘునాథపల్లి :
మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అభివృద్ధికి నిదర్శనమని ఆయన స్ఫూర్తితో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని మాజీ జడ్పిటిసిలు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి మారుజోడు రాంబాబు బొల్లం మణికంఠ అజయ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ అన్నారు సోమవారం స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి జన్మదిన సందర్భంగా రఘునాథపల్లి బస్టాండ్ సమీపంలో కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి మండల పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్ అధ్యక్షత జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించారని అదే విధంగా రానున్న రోజుల్లో కూడా రఘునాథపల్లి మండలానికి నిధులు ఇచ్చినందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు కడియం శ్రీహరి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రఘునాథపల్లి మండలం కుర్చపల్లి గ్రామానికి జ్యోతిరావు పూలే హాస్టల్ మంజూరు చేయడం జరిగింది అదేవిధంగా సబ్ స్టేషన్ కూడా మంజూరు అయిందని వారు అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రైతు బీమా రెండు లక్షల రూపాయలు మహిళలకు మహాలక్ష్మి పథకం అమలు రానున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్లు గంగిడి నరసింహారెడ్డి చీమలపాటి రవీందర్.. మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె రమేష్ పటేల్.. గాదే మహేందర్ రెడ్డి,ఎంపీటీసీ సభ్యులు పేర్ని ఉషా రవి,రచ్చ సోమనాథ్,జీడికంటి రాజకుమార్,కొమురెల్లి,మండలంలోని వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన సదస్సు కల్పించిన చేర్యాల సిఐ శ్రీను

**కేజీబీవీ కొమురవెల్లి విద్యార్థినిలకు మహిళల రక్షణ చట్టాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్ పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు గౌడ్, హుస్నాబాద్ షీ టీమ్ బృందం**

**-అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు**

**-సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది**

**-మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత**



అక్షర విజేత, కొమురవెల్లి: భారతదేశంలో అమలైతున్న నూతన చట్టాల గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి. ఈ సందర్భంగా చేర్యాల సీఐ శ్రీను, మాట్లాడుతూ చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. కష్టపడి చదవాల్సిన వయస్సులో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు, నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు ఉద్యోగాలు సాధించి ఎన్నో రంగంలో స్థిరపడుతున్నారని తెలిపారు. చదువుపై క్రమశిక్షణ, పట్టుదల, నేర్చుకోవాలని తపన తప్పకుండా కలిగి ఉండాలని పేర్కొన్నారు. కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు. భారతదేశంలో నూతన చట్టాలు జూలై 1 నుండి అమలు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ నూతన చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. నూతన చట్టాలలో నేరం చేసిన నేరస్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయని పేర్కొన్నారు. మహిళలు, పిల్లలు ఎవరితోటైనా హింసకు ఎవరైనా హేళనంగా మాట్లాడిన మౌనం వీడి తల్లిదండ్రులకు కానీ స్నేహితులకు కానీ చెప్పుకోవాలని సూచించారు. లేనిపక్షంలో డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. పిల్లలు మహిళలు ఏమైనా సమస్యలు ఇంట్లో కానీ బయట కానీ ఎదుర్కొంటే వెంటనే షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667343 మహిళా పోలీస్ స్టేషన్ నెంబర్ 8712667435 హైదరాబాద్ ఉమెన్ సేఫ్టీ వింగ్ 9440700906, 040-27852246 ఫోన్ చేసినచో (ఫేస్ బుక్, %ంఎజ్ంష్ట్రవ్మఋఎ%,) (మెయిల్ ఐడి %ంఎజ్-ంష్ట్రవ్మఋఎఏస్త్రఎఋఅశ్రీ.ఎశీఎ%), సమాచారం అందించాలని, సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ నీరజ, కొమురవెల్లి ఎస్ఐ రాజు గౌడ్, సదయ్య , హెడ్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుళ్లు స్వప్న, ప్రశాంతి, కానిస్టేబుళ్లు కృష్ణ, శివకుమార్ పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరడం సిగ్గుచేటు

**పార్టీ మారిన వారికి సరైన సమయంలో ప్రజలు తగిన బుద్ధి చెప్పాలి**

**బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు టైగర్ భూమొల్ల కృష్ణయ్య**

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
బిఆర్ఎస్ పార్టీ తరపున గెలిచి న ఎమ్మెల్యేలు, కొంతమంది పార్టీ నాయకులు, వారి వారీ స్వార్థం కోసం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ,వారికి సరైన సమయంలో ప్రజలే తగిన బుద్ధి చెప్పాలని, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు, బి ఆర్ టి యు, రాష్ట్ర ఉపాధ్యక్షులు, టైగర్ భూమొల్ల. కృష్ణయ్య ప్రజలకు పిలుపునిచ్చారు. కొంతమంది ఎమ్మెల్యేలు , కొద్దిమంది పార్టీ నాయకులు తల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీ నీ వీడి, కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని తీవ్రంగా తప్పు పట్టారు, కొంతమంది ఉద్యమ ద్రోహులు, వారి స్వార్థం కోసం వివిధ పార్టీల నుండి వచ్చి , బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారు మాత్రమే, పార్టీని వీడి వెళుతున్నారని, ఉద్యమకారులు నిజమైన పార్టీ నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఎవ్వరు కూడా పార్టీని వీడి వెళ్ళకూడదు అని కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. రాబోవు భవిష్యత్తు అంతా బిఆర్ఎస్ పార్టీదేనని, తప్పకుండా మళ్లీ అధికారంలోకి బిఆర్ఎస్ పార్టీ వస్తుందని, గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, మాజీ ముఖ్యమంత్రి , బిఆర్ఎస్ పార్టీ అధినేత, కేసిర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ , జిల్లా ఇన్చార్జి, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితమ్మ అండగా ఉన్నారని, ఎవరు కూడా అధైర్య పడవద్దు అని, ధైర్యం చెప్పారు. రాష్ట్రంలోనీ కొన్ని నియోజకవర్గాలల్లో , కొంతమంది మాజీ ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు చేసిన తప్పిదాల వల్లనే బిఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవాల్సి వచ్చిందని, ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఏమాత్రం పాల్గొనని, కొంతమంది పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఉద్యమకారులను, పార్టీ సీనియర్లను, పట్టించుకోకపోవడం, అహంకార పూరితంగా వ్యవహరించడం, ఒంటెద్దు పోకడలు పోవడం, మూలంగానే, ప్రజలు అలాంటి నాయకులకు ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పారని, గుర్తు చేశారు. గ్రామాలల్లో ,పట్టణాలల్లో బి ఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్నదని, నాయకత్వం ఎక్కడ చెక్కుచెదరలేదని గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అధిష్టానం ఎప్పుడూ అండగా ఉంటుందని, గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి, ఎవరూ భయపడవలసిన అవసరం లేదని, కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం, ఇతర పార్టీల నాయకులను, ఎమ్మెల్యేలను, చేర్చుకోవడం పై పెట్టిన శ్రద్ధ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపైన , అభివృద్ధిపైన ,పెడితే మంచిదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 7నెలలు గడుస్తున్న ఎన్నికల ముందు తెలంగాణ ప్రజలకు, ఇచ్చిన హామీలపై ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదని, ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే రైతులు, కార్మికులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, మహిళలు, విద్యార్థులు, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గతంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, కెసిఆర్ ప్రభుత్వంమే బాగుండే అని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని గుర్తు చేశారు. వికారాబాద్ జిల్లా నుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్ కుమార్, ఇద్దరు ప్రధానమైన నాయకులు వికారాబాద్ జిల్లాలో ఉన్నప్పటికీ ,అభివృద్ధిలో మాత్రం ముఖ్యమంత్రి కొడంగల్ కే ముఖ్యమంత్రి అయినట్టుగా, కొడంగల్ కే నిధులు కేటాయించి అభివృద్ధి చేసుకుంటున్నాడు తప్ప, వికారాబాద్ జిల్లా లోని వివిధ నియోజకవర్గల పైన గాని, జిల్లా అభివృద్ధి పైన గాని, ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పరిస్థితి ఇలాగే కొనసాగితే, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున ఆందోళన-పోరాటాలు చేపడుతామని కృష్ణయ్య హెచ్చరించారు.



# డెంగ్యూ, మలేరియా వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి
డెంగ్యూ, మలేరియా వ్యాదులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా నిరోధించేందుకు మంచి త్రాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. గురుకుల పాఠశాలలు, వసతి గృహాల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉండేలా, ఎక్కడ కూడా నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్తలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాదులను దృష్టిలో పెట్టుకొని ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు వేడి చేసి చల్లార్చిన నీటిని తీసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ఏఎన్ఎం లు తరచుగా వసతి గృహాలు, పాఠశాలల వంట గదులను సందర్శించి తగు సూచనలు చేయాలని ఆయన తెలిపారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ వేసేందుకు చర్యలు తీసుకునేలా మున్సిపల్, పంచాయతీల ప్రత్యేక అధికారులు బాధ్యతగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. గురుకుల పాఠశాలలు, వసతగృహాలను వైద్య సిబ్బంది సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, అదేవిధంగా మందులను కూడా సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రైవేటు విద్యాసంస్థల్లో కూడా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించుకునేలా ఉత్తర్వులు జారీచేయాలని డీఈవో కు సూచించారు.




ఈ సమన్వయ సమావేశంలో ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, వైద్య ఆరోగ్యశాఖ అదనపు డైరెక్టర్ అమర్ సింగ్ నాయక్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పవన్ కుమార్, డిఇఓ రేణుక దేవి, ఎస్సీ, బీసీ, మైనార్టీ శాఖల అధికారులు మల్లేష్ , ఉపేందర్, హనుమంతరావు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం జూలై 9,2024
హైదరాబాద్



## అచ్చంపేట ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ సస్పెండ్ చేయాలంటూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ..

# విద్యాశాఖ కార్యాలయం ముట్టడి




అక్షర విజేత కామారెడ్డి బ్యూరో

కామరెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం అచ్చంపేట ఆదర్శ పాఠశాలలో జరిగిన అవినీతి అక్రమాలపై తక్షణం ఆ పాఠశాల ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలంటూ సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చలో మండల విద్యాధికారి కార్యక్రమాన్ని చేపట్టారు. ఆదర్శ పాఠశాల నుంచి భారీ ర్యాలీగా మండల విద్యాధికారి కార్యాలయం వరకు ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నేతలు తో పాటు విద్యార్థులు తరలివచ్చారు. సోమవారం చలో మండల విద్యాధికారి కార్యక్రమం ఉందని తెలుసుకుని మండల విద్యాధికారి దేవి సింగ్ తప్పించుకొని తిరుగుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ ఆరోపించారు. ఇటీవల ఆదర్శ పాఠశాలలో మండల విద్యాధికారి జరిపిన విచారణలో ఏకపక్షంగా నిర్వహించారు అజయ్ ఆరోపించారు. ఆదర్శ పాఠశాలలో జరిగిన విచారణ పై తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విద్యాశాఖ అధికారి దేవి సింగ్ పై అధికారులకు నివేదిక అందిస్తామని చెప్పడంలోనే ఏకపక్షంగా విచారణ జరిగినట్లు తేలిపోయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ ఆరోపించారు. విద్యాధికారి చేత కాకుండా మిగతా అధికారి చేత విచారణ జరిపించాలని అజయ్ డిమాండ్ చేశారు . అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయడమే కాకుండా, ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలంటూ ఆయన డిమాండ్ చేశారు, పేరుకు మాత్రం ఆదర్శ పాఠశాల చెప్పుకోవడమే తప్ప అక్కడ అన్ని సమస్యలేనని అజయ్ వెల్లడించారు. ఆదర్శ పాఠశాలను కనీసం వంటగదిలేక రోడ్డుపైన తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్డులో వంటలు చేయడం ఇది ఎంత ప్రమాదమని ఆయన వెల్లడించారు. రేకుల షెడ్డులో వంట.. చెట్ల కింద తిండి కొనసాగుతుందని ఇప్పటికైనా ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు స్పందించి ఆదర్శ పాఠశాల లో నెలకొన్న సమస్యలు తీర్చాలంటూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో జుక్కల్ ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు షేక్ ఫిరోద్దీన్, డివిజన్ కమిటీ సభ్యులు ఫారుక్, జమీల్, విద్యార్థులు సందీప్ కిషోర్ పాల్గొన్నారు.

## దేవరకొండ వాసవి నగర్ లో గోరింటాకు సంబరాలు



అక్షరవిజేత, దేవరకొండ టౌన్

ఆషాడ మాసం సందర్భంగా దేవరకొండ పట్టణంలోని వాసవి నగర్ కు చెందిన మహిళలు సోమవారం గోరింటాకు పండుగ సంబరాలు నిర్వహించారు. గౌరీ పూజతో ప్రారంభించి అమ్మవారిని కొలుస్తూ మంగళ హారతులతో, పాటలతో ఆద్యంతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుంచకూరి లక్ష్మీ రాముతో పాటు మహిళలు గోరింటాకు ప్రాముఖ్యతను వివరిస్తూ గౌరీ దేవతను పూజిస్తూ గోరింటాకు పెట్టుకున్నారు. లక్ష్మీ, పుష్ప, గిరిజ, అమృత, కళావతి, అండాలు, ఆషాడ మాసం సందర్భంగా దేవరకొండ పట్టణంలోని వాసవి నగర్ కు చెందిన మహిళలు సోమవారం గోరింటాకు పండుగ సంబరాలు నిర్వహించారు. గౌరీ పూజతో ప్రారంభించి అమ్మవారిని కొలుస్తూ మంగళ హారతులతో, పాటలతో ఆద్యంతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కుంచకూరి లక్ష్మీ రాముతో పాటు మహిళలు గోరింటాకు ప్రాముఖ్యతను వివరిస్తూ గౌరీ దేవతను పూజిస్తూ గోరింటాకు పెట్టుకున్నారు. లక్ష్మీ, పుష్ప, గిరిజ, అమృత, కళావతి, అండాలు, జ్యోతి పాల్గొన్నారు.



# ప్రజావాణికి 122 ఫిర్యాదులు

### ప్రజావాణికి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రజావాణి ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా తక్షణమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. జూలై 8 నుండి మండల స్థాయి ప్రజావాణి ఉంటుందని,ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మొదటిసారిగా మండలాలలో పూర్తిస్థాయిలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రతి మండలం లో కుడా మండల కార్యాలయాల లో మండల అధికారులు ప్రజా ఫిర్యాదులు స్వీకరిస్తారని అయన అన్నారు., నియోజకవర్గ పరిధిలో మున్సిపల్ కమీషనర్ లు ప్రజా వాణి దరఖాస్తు లు స్వీకరిస్తారని తెలిపారు.సోమవారం కల్లెక్ట్రేట్ సమావేశము హాలు నందు నిర్వహించిన ప్రజావాణికార్యక్రమం లో ప్రధానంగా విద్య,వైద్య, బిసి,గిరిజన సంక్షేమం, విద్యుత్, పంచాయతీ, పింఛన్లు, మున్సిపాలిటీ, ధరణి, మైన్స్, భూ సర్వే తదితర అంశాలకు సంబంధించి 122 ఫిర్యాదులు వచ్చాయని,అట్టి ఫిర్యాదులను ఆయా శాఖాధికారులకు అందజేస్తూ ప్రజావాణి ద్వారా స్వీకరించిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రజావాణి తో పాటు ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వచ్చిన ఫిర్యాదులకు అత్యంత ప్రాధాన్యత నిస్తూ క్షుణ్ణంగా పరిశించి పరిష్కరించాలని అన్నారు. ప్రజావాణి కార్యక్రమం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, రెవిన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , ఆర్ డి ఓ వాసు చంద్ర,వివిధ శాఖ ల జిల్లా స్థాయి అధికారులు ,తదితరులు పాల్గొన్నారు.

## అద్వాన స్థితిలో మీర్జాపూర్ అంగన్వాడి సెంటర్ అంగన్వాడి సెంటర్లో దుర్వాసన వెదజల్లుతుంది





అక్షర విజేత బాన్సువాడ ఆర్ సి ఇన్చార్జి

నసురుల్లాబాద్ మండల్ మిర్జాపూర్ గ్రామంలో అంగన్వాడి కేంద్రం దుర్వాసనతో దర్శనమిస్తుంది అసలే వర్షాకాలం దానికి తోడు సీజన్ వ్యాధులుఅంగన్వాడి కేంద్రంలో తాగడానికి మినరల్ వాటర్ లేవు కరెంటు లేదు పరిసరాలు పరిశుభ్రతంగా లేవు పిల్లలను పంపించడానికి తల్లిదండ్రులు భయభ్రాంతులకు గురవుతున్నారు సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులు విలేకరులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లిన విలేకరులు విద్యార్థుల తల్లిదండ్రులు అంగన్వాడి టీచర్ లక్ష్మిని అడగగా నేను ఏమి చేయాలి మా పై అధికారికి అడగండి ఇది నా బాధ్యత కాదు అని సమాధానం ఇవ్వడంతో సిడిపిఓ కళావతి మేడం ని ఫోను ద్వారా సంప్రదించగా విద్యార్థి తల్లిదండ్రులు పరిసరాలు పరిశుభ్రతంగా లేవు దుర్వాసన వస్తుంది మా పిల్లల్ని ఏ విధంగా పంపాలి అని అడగగా అది పాత బిల్డింగు అట్లాగే ఉంటుంది దానికి నేను ఏం చేయాలి సూపర్డెంట్ తో మాట్లాడుకోండి అని వ్యంగ్యంగా సమాధానం ఇస్తుంది ఒక ప్రాజెక్ట్ ఆఫీసర్ అయి ఉండి కూడా ఇలాంటి వ్యంగ్యమైన భాషలో మాట్లాడడం సరైనది కాదు అని పిల్లల తల్లిదండ్రులు వాపోయారు ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు అక్షర విజేత ప్రతినిధితో తెలిపారు ఇప్పటికైనా పై అధికారులు అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని మిర్జాపూర్ గ్రామ ప్రజలు కోరుతున్నారు



## గ్రామాలలో వీధిలైట్లకు మరమ్మతులు వెంటనే చేపట్టాలి

### సిపిఎం నాయకులునందిపాటి వెంకన్న



అక్షర విజేత మరిపెడ:-

మరిపెడ మండలంలో వివిధ గ్రామ పంచాయతీలలో వీధిలైట్లు వెలుగక అనేక గ్రామాలలో వివిధ ప్రాంతాలు చీకట్లో ఉంటున్నాయని వెంటనే వీధిలైట్లు కు మరమ్మతులు చేపట్టి ఏర్పాటు చేయాలని సిపిఎం మండల నాయకులు నందిపాటి వెంకన్న అధికారులను కోరారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మండలంలో 44 గ్రామపంచాయతీలు ఉండగా అందులో 22 గిరిజన తండాల గ్రామ పంచాయతీలు ఉన్నట్లు తెలిపారు. అయితే ఇటీవల కాలంలో సర్పంచులు, ఎంపీటీసీలు పాలన పూర్తి కావడంతో అధికారులకు గ్రామపంచాయతీల బాధ్యతలు ఇచ్చినప్పటికీ పెద్దగా ఎవరు పట్టించుకోవటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అనేక గ్రామాలలో వీధిలైట్లు వెలగక దళిత కాలనీలు, గిరిజన తండాలు పేదలు ఉంటున్న ప్రాంతాలలో చిమ్మ చీకట్లు కమ్ముకుంటున్నాయని తెలిపారు. దీంతో వర్షాకాలం కావడంతో తేళ్లు పాములు సంచారిస్తున్నాయన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఉన్నప్పటికీ గ్రామ పంచాయతీలకు నిధులు లేక విధులు నిర్వహించలేక పోతున్నట్లు తెలిసిందన్నారు. దీంతో వారు కూడా చేసేదేం లేక పట్టించుకోనట్లు ఉన్నట్లు మా సర్వేలో తేలింది అన్నారు. ప్రభుత్వం స్పందించి మండల ప్రత్యేక అధికారుల కు బడ్జెట్ తో కూడిన సర్వ అధికారాలను ఇవ్వాలని, వెంటనే స్పందించి అన్ని గ్రామాలలో వీధిలైట్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి గ్రామాలలో వీధిలైట్లు వెలిగే విధంగా చూడాలని
ఆయన కోరారు.

## మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ రేఖాగౌడ్ కు సన్మానం



అక్షర విజేత గజ్వేల్ :

గౌడ సంఘం మోకు దెబ్బ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికైన బాలగోని రేఖా గౌడ్ ను సోమవారం సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ లోని రేఖా గౌడ్ నివాసంలో మహిళా నాయకురాలు కంకణాల నిర్మల ఆధ్వర్యంలో రేఖ గౌడ్ కు శాలువాతో సత్కరించి స్వీట్ తినిపించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్మల మహిళలు.అన్ని రంగాల్లో రాణించాలని అందులో భాగంగా మా ఆత్మీయురాలు రేఖా గౌడ్ కు ఉన్నత పదవి లభించిన సందర్భంగా చిరు సన్మానం చేసి అభినందనలు తెలపడం జరిగిందని అన్నారు.అనంతరం రేఖా గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు గౌడ సంఘం మోకు దెబ్బ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు అలాగే గౌడ సమాజం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగడం జరుగుతుందని గౌడ సమాజం సంఘటితంతోనే మన హక్కులు సాధించడం సాధ్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తుమ్మ మధు, గుర్రం గణేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు.



అక్షర విజేత, కొండమల్లేపల్లి.

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఉట్కూరి వేమన్ రెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు , సీనియర్ నాయకులు పెద్ది శెట్టి సుధాకర్,గంధం సురేష్,మాజీ ఎంపీటీసీ లు జగన్ నాయక్,లాలూ నాయక్, శంకర్ గౌడ్ ,కోట్ల జగదీష్ ,సుక్య నాయక్ ,మధు నాయక్, వరికుప్పల శ్రీనివాస్ , భీమ్ సింగ్ నాయక్, మల్లయ్య, ఇస్లావత్ సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

విజేత
మంగళవారం జూలై 9,2024
అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION



## ఎంటెక్ లో వైష్ణవికి గోల్డ్ మెడల్

అక్షరవిజేత,సంగారెడ్డి :
సదాశివపేట పట్టణానికి చెందిన నాగారం వైష్ణవి ఎంటెక్లో గోల్డ్ మెడల్ సాధించింది. 2022 23 సంవత్సరంలో సివిఆర్ కాలేజ్ హైదరాబాదులో విద్యను అభ్యసించింది. యూనివర్సిటీలో ఎంతోమంది విద్యార్థిని విద్యార్థులు ఉండగా వారిలో ఎంటెక్ చదువుతున్న నాగారం వైష్ణవి యూనివర్సిటీ టాపర్గా నిలిచింది. ఈ సందర్భంగా ఆదివారం నాడు కళాశాల యాజమాన్యం ఛాన్సర్ మరియు సిబ్బంది కలిసి వారి చేతుల మీదుగా ఎంటెక్లో గోల్డ్ మెడల్ సాధించినందుకు ఆమెను సత్కరించారు. ఈ మేరకు కళాశాల యాజమాన్యం ఆమె నైపుణ్యత చాలా గొప్పదని, తను చదువులో ఎంతో శ్రద్ధతో చదువు మీద దృష్టి పెట్టి, ఉత్తమ అవార్డు రావడం కళాశాలకు గర్వకారమని కొనియాడారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. నాగారం వైష్ణవి పట్టా అందుకోవడం మా కళాశాలకు గొప్ప పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టడం మాకు చాలా ఆనందకరమని ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా ఈ వైష్ణవి తల్లిదండ్రులు నాగారం నరసింహులు మాధవి తమ కూతురు చదువులో గోల్డ్ మెడల్ సాధించడం మాకు చాలా సంతోషకరమన్నారు.ఈ కార్యక్రమంలో రాజు వైష్ణవి, జగదీశ్వర్ సువర్ణ హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకోసం నిరంతరం శ్రమించిన నాయకుడు వై ఎస్ ఆర్

## మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శోభారాణి

### బతికేపల్లిలో ఉపాధి కూలీలకు పండ్ల పంపిణీ

అక్షర విజేత జగిత్యాల ప్రతినిధి



పేద ప్రజల సంక్షేమానికి ఎన్నోరకాల ప్రభుత్వ పథకాలను ప్రవేశపెట్టి పేదలకు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి చేరువయ్యారని మహిళ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, పెగడపల్లి మండలం బతికేపల్లి మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి కొనియాడారు. పేద ప్రజల కోసం నిరంతరం శ్రమించారన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,దివంగత స్వర్గీయ డాక్టర్ వై. ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్బంగా సోమవారం పెగడపల్లి మండలం బతికేపల్లిలో ఉపాధిహామీ కూలీలకు తాటిపర్తి శోభారాణి పండ్లు పంపిణీ చేశారు.

వైఎస్ఆర్ 75 వ జయంతి రోజున ఆయన జ్ఞాపకార్థం బతికేపల్లిలో శోభారాణితో పాటు కూలీలు కలిసి 75 మొక్కలు నాటి వైఎస్ కు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ

పెద ప్రజల కష్ట సుఖాలను తెలుసుకోవడానికి పాదయాత్ర చేసి పేదల గుండెల్లో వైయస్ఆర్ చిరస్థాయిగా నిలిచి పోయారని పేర్కొన్నారు. ఆరోగ్య శ్రీ,ఉచిత కరెంటు వంటి ఎన్నో పథకాలు అమలు చేసిన మహానుభావుడని,ఆయన ఎందరికో స్ఫూర్తిదాయకమన్నరు.

వై ఎస్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని శోభారాణి సూచించారు.

### కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం పరిధిలో గల సీసీ కెమెరాలు రిపేర్ చేయించిన ఎస్సై రాజు



అక్షర విజేత, కొమురవెల్లి:
కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం యొక్క భద్రత దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దేవస్థానం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న సీసీ కెమెరాలు సోమవారం రోజున రిపేర్ చేయించడం జరిగింది. మొత్తంగా టెంపుల్ ఆవరణలో 20 కెమెరాలు పోలీస్ స్టేషన్ పరిధిలో 22 కెమెరాలు దేవస్థానం ఈవో సహకారంతో ఎస్ఐ రిపేర్ చేయించడం జరిగింది. రాష్ట్రంలో పేరుగాంచిన పుణ్యక్షేత్రం అయినందున భక్తులు అధిక సంఖ్యలో రావడం వలన వారి భద్రతా దృష్ట్యా కెమెరాలను ఏర్పాటుచేసి నిఘా పెంచడం జరిగింది.

## ప్రభుత్వం నిషేధించిన 50 వేల రూపాయల విలువ గల గుట్కాలు స్వాధీనం

### ప్రభుత్వం నిషేధించిన 50,000/- రూపాయలు వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు, పట్టుకున్న సిద్దిపేట టాస్క్ ఫోర్స్ మరియు గౌరారం పోలీసులు



అక్షర విజేత గజ్వేల్ :
సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం లోని గౌరారం గ్రామంలో దేశపతి మహేష్ కుమార్ కిరాణా షాపులో షాపు యజమాని దేశపతి మహేష్ తండ్రి రాములు నివాసం గౌరారం అతను ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు అమ్ముతున్నాడని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది గౌరారం పోలీసులు కలసి వెళ్లి షాపులో తనిఖీలు నిర్వహించగా ప్రభుత్వం నిషేధించిన వివిధ రకాల గుట్కా ప్యాకెట్లు కాటన్ బాక్సులలో ప్యాక్ చేసి ఉన్నవి మొత్తం 50,000 రూపాయలగుట్కా ప్యాకెట్ల ను పట్టుకున్నారు.గౌరారం పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక, పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జూదం, గ్యాంబ్లింగ్ చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై ప్రభుత్వం నిషేధించిన గుట్కాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.గ్రామాలలో,పట్టణాలలో ఇసుక, అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా గ్యాంబ్లింగ్, పేకాట, ప్రభుత్వం నిషేధించిన గుట్కాలు కలిగి ఉన్నా రవాణా చేసిన మరిఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

## మెదక్ జిల్లా హావేలి ఘనపూర్ పోలీస్ స్టేషన్ లో ఏసిబి సోదాలు.

### కేసు విషయంలో లంచం తీసుకుంటూ ఎసిబి కి పట్టుబడ్డ ఎస్ఐ ఆనంద్ గౌడ్.

అక్షర విజేత.రామాయంపేట



మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ పోలీస్ స్టేషన్ లో విచారణ కొనసాగిస్తున్న ఏసీబీ అధికారులు విచారణ తర్వాత వివరాలు వెల్లడిస్తామన్న ఏసీబీ అధికారులు.గత నెల 26 నాడు ఇసుక టిప్పర్ ను సీజ్ చేసిన స్పెషల్ పార్టీ పోలీసులు.
మెదక్ పట్టణానికి చెందిన పూల గంగాధర్ నుండి 50 వేలు రూపాయలు డిమాండ్ చేసిన హవేలీ ఘనపూర్ ఎస్సై అరవింద్ గౌడ్.గత నెల 28 తేదీన ఏసీబీ ని ఆశ్రయించిన ఇసుక టిప్పర్ యజమాని గంగాధర్ 20 వేలు రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ హవేలీ ఘనపూర్ ఎస్ ఐ ఆనంద్ గౌడ్.

## మృతుల ఇళ్లకు వెళ్లి నివాళులర్పించిన ఎంపీ రఘురాం రెడ్డి ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి, మూడు శివ కుటుంబాలకు పరామర్శ

అక్షర విజేత నేలకొండపల్లి



కూసుమంచి: అనారోగ్య కారణాలతో ఈశ్వర మాదారంలో మృతి చెందిన మాజీ సర్పంచ్ ఎర్రబోలు సూర్యనారాయణ రెడ్డి తండ్రి రంగారెడ్డి మృతదేహాన్ని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి సోమవారం సందర్శించి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులు సూర్యనారాయణ రెడ్డి, ఇతరులను ఈ సందర్భంగా ఓదార్చారు. ఇదే మండలంలో బురాన్ గుట్ట తండాలో మూడు శివ సతీమణి అంకిత మృతి చెందగా ఆమె మృతదేహాన్ని ఎంపీ సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమాల్లో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



అక్షర విజేత, మోర్తాడ్ : ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం బిజెపి కిషన్ మోర్చా అధ్యక్షులు లోలపు రమేష్ ఆద్వర్యంలో తహసీల్దార్ ఎం.డి యూసుఫ్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, వచ్చిన వెంటనే రైతులకు రైతు భరోసా, రుణమాఫీ, ప్రతి పంటలకు 500 రూపాయల బోనస్, కౌలు రైతులకు సైతం ఆర్థిక సాయం అందిస్తామని చెప్పి ఆరు నెలలు గడిచిపోయినప్పటికీ ఇప్పటివరకు రైతులకు అందించిన దాఖలు లేవని ఆయన విమర్శించారు. వర్షాకాలం ప్రారంభమై నెల రోజులు అవుతున్న ఇప్పటివరకు రైతుబంధు గానీ, రైతు రుణమాఫీ గాని, రైతులు యాసంగిలో పండించిన గత పంటలకు బోనస్ రైతులకుఇవ్వలేదని ఆయన ఆరోపించారు. రైతుల సంక్షేమం పట్ల సీ.ఎం. రేవంత్ రెడ్డి కి, కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతుల పట్ల ప్రేమ ఉంటే వెంటనే రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసి అందించాలన్నారు. రైతు కూలీలకు, కౌలురైతులకు సైతం పథకాలను అందిస్తామని చెప్పి అందించడం లేదన్నారు. వారికి సైతం పథకాలను అందించి రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దాసరి రంజిత్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు నాయకుడి గంగారెడ్డి, లోలపు సంజీవ్, అయిన్ల లింగారెడ్డి, దాసరి లింబాద్రి, జక్కు భూమేశ్వర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ లో రాజాకీయ అలజడి.




అక్షర విజేత అలంపూర్ మండలం
కాంగ్రెస్ పార్టీలోకి బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే అజయుడు చేరికకు రంగం సిద్ధం...
రేపు హైదారాబాద్ లో అలంపూర్ నియోజకవర్గ తన అనుచరులతో నాయకులతో సమావేశం ఏర్పాటు చేసినట్టు సమాచారం...
ఈనెల 11 న సిఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొనున్నట్టు ఆంపూర్ నియోజకవర్గంలో గుసగుసలు వినిపిస్తున్నాయి...ఇక నిన్న ఎమ్మెల్సీ చల్లా,మంత్రులు పొంగులేటి,జూపల్లి,గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడుతో కలిసి సిఎం రేవంత్ రెడ్డితో సమావేశం అయినట్టు అలంపూర్ పార్టీ వర్గాల్లో జోరుగా చర్చలు నడుస్తున్నాయి...

## ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలి. ఆర్డీవో కు వినతి పత్రం అందించిన రైతు సంఘం నాయకులు.

అక్షర విజేత బోనకల్ : రావినూతల, నారాయణపురం గ్రామాల రెవెన్యూ పరిధిలో పట్టాదార్ పాస్ పుస్తకం కలిగి ఉండి ధరణిలో తమ పేరు చూపించకుండా, ఎలాంటి ఆధారాలు లేని వారి పేరు మీద అదే సర్వే నెంబరు లో భూమి చూపిస్తుండటంతో పలువురు రైతులు ఇబ్బందులు పడుతున్నారని,అలాంటి ధరణి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సోమవారం బోనకల్ తాసిల్దార్ కార్యాలయానికి విచ్చేసిన ఆర్డిఓ గుంటుపల్లి గణేష్ కు గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు పంతు, రైతు సంఘం నాయకులు చేబ్రోలు నరసింహారావు సిఐటియు నాయకులు గుగులోతు నరేష్ తో కలిసి వినతిపత్రం అందించారు. ధరణి సమస్యలపై రైతులు తాసిల్దార్ కార్యాలయం చుట్టూ పలుమార్లు తిరిగినా కానీ వారి సమస్య పరిష్కారం కావడం లేదని, వాటిని వెంటనే పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఆర్డీవో పట్టాదారు పాస్ పుస్తకం కలిగిన రైతులకు వెంటనే న్యాయం చేయాలని, ఆ సమస్యలపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

అక్షర విజేత NEWS
నిజం నిర్భయం నిష్పక్షం
SUBSCRIBE ENABLE NOTIFICATION
విజేత
మంగళవారం జూలై 9,2024
హైదరాబాద్

## వ్యవసాయ మోటార్ల విద్యుత్ వైర్ల అపహరణ.



అక్షర విజేత : చిగురుమామిడి: అర్ధరాత్రి వేళ పొలాల వద్ద ఎవరులేని సమయంలో దొంగలు విద్యుత్ మోటార్ పంపుల వైర్లను దొంగిలిస్తున్న ఘటన చిగురుమామిడి మండలం లోని నవాబుపేట లో జరిగింది.గత వారం రోజులుగా అర్ధరాత్రి పొలాల వద్ద ఎవరు లేకపోవడం గమనించిన దొంగలు ఈ దొంగతనాలు చేస్తున్నట్లు బాధిత రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన కూతురు నారాయణరెడ్డి బావి మోటార్ వైరు 40 మీటర్లు,పిల్లి కనుకయ్య 42 మీటర్లు,వరుకోలు ఐలయ్య 200 మీటర్లు,పిల్లి శ్రీకాంత్ 40 మీటర్లు,బోడ బాలయ్య 50 మీటర్లు,గడిపె రాయమల్లు 60 మీటర్లు రైతులకు చెందిన మోటారు వైరును ఆదివారం రాత్రి వ్యవసాయ పొలాల వద్దనుండి గుర్తు తెలియని దుండగులు అపహరించుకుపోయారని బాధితులు తెలిపారు.దొంగిలించబడిన వైరు విలువ దాదాపు 70 వెల రూపాయలు ఉంటుందని రైతులు ఆవేదన చెందుతూ తెలిపారు.ఇలాంటి ఘటనే గత నాలుగైదు రోజుల క్రితం అదే పరిసర ప్రాంత పొలాల్లో విద్యుత్ వైరు,మోటార్లను దొంగలు అపహరించుకుపోయారన్నారు,మళ్ళీ ఆదివారం రాత్రి అదే తరహాలో మరో దొంగతనం జరగటంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.రైతుల పొలాలు పొట్లపల్లి శివారులో ఉండడంతో సోమవారం హుస్నాబాద్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.ఇలాంటి చోరీలు మళ్ళీ జరగకుండా పోలీసులు వెంటనే దొంగలను పట్టుకోవాలని రైతులు కోరుతున్నారు.

## లింకు రోడ్ల ట్రాఫిక్ సమస్యను తగ్గించవచ్చు ఎమ్మెల్యే



అక్షర విజేత, కుత్బుల్లాపూర్ :- కుత్బుల్లాపూర్ 126 - జగద్గిరి గుట్ట డివిజన్ పరిధి భూదేవి హిల్స్ లో ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పర్యటించారు. ఈ సంధర్భంగా స్థానికులు భూదేవి హిల్స్ హై టెన్షన్ లైన్ మీదుగా నూతన రోడ్డు నిర్మాణం చేపట్టాలని, అదేవిధంగా భూదేవి హిల్స్, లెనిన్ నగర్ లలో మిగిలిపోయిన అండర్ గ్రౌండ్ పనులు, విద్యుత్ లైన్ మరమ్మత్తు పనులను చేపట్టాలని ఎమ్మెల్యే ని కోరగా సానుకూలంగా స్పందించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ జగద్గిరి గుట్ట ప్రజలకు భూదేవి హిల్స్ మీదుగా నూతన రోడ్డు నిర్మాణం చేపట్టడం ద్వారా కూకట్ పల్లికి వెళ్లే రహదారిపై ట్రాఫిక్ రద్దీని తగ్గించవచ్చని, కావున ఈ రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు అధికారులు వెంటనే వ్యయ ప్రణాళికలు రూపొందించి వీలైనంత త్వరగా పనులను చేపట్టి ప్రజలకు వినియోగంలోకి తేవడంతో పాటు, కాలనీలోనీ విద్యుత్ లైన్ మరమ్మత్తు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం చైర్మన్ వేణు యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, నాయకులు ఎత్తరి మారయ్య, విఠల్ ముదిరాజ్, కృష్ణ, సోమయ్య, కె.వి.రాజు, అయోధ్య, యువ నాయకులు జైహింద్, తారా సింగ్, దాసు, మల్లాచారి, త్రివేణి, లక్ష్మి



తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ రాజశేఖరరెడ్డి కృషితోనే మెదక్ కు రైల్వే లైన్

**రైల్వే నిర్మాణంలో 50% వాటా రాష్ట్రం బరిస్తుందని కేంద్రానికి లేఖ ఇచ్చిన వైఎస్...పీఎం మన్మోహన్ సింగ్ అంగీకారం**

**అభివృద్ధి సంక్షేమ ఫలాల ప్రదాత**

**వైయస్ సేవలు చిరస్మరణీయం**

**వైయస్ తో ఎనలేని అనుబంధం**

**మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి**



అక్షరవిజేత, పాపన్నపేట
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్నటువంటి తెలుగు వారి హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని మెదక్ మాజీ శాసనసభ్యులు శశిధర్ రెడ్డి అన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్యంగా రాజశేఖర్ రెడ్డి గురించి చెప్పాలంటే అసలు రెండు మూడు రోజులైనా కూడా సరిపోదన్నారు. ప్రధానంగా మెదక్ నియోజకవర్గానికి వారు అక్కన్నపేట నుంచి మెదక్ రైల్వే లైనుకు అంకురార్పణ చేసి, ఆ రైల్వే లైన్ కయ్యే ఖర్చులో సగభాగం రాష్ట్ర ప్రభుత్వమే భరించే విధంగా కేంద్ర ప్రభుత్వానికి ఉత్తరం వ్రాసిన విషయాన్ని వివరించారు. తాను మెదక్ శాసనసభ్యులుగా ఉన్న సమయంలో మెదక్ రైల్వే లైన్ మంజూరు గురించి అఖిలపక్షం నాయకులను తీసుకెళ్లి ప్రతిపాదనలు అందజేయగా, తన విజ్ఞప్తి మేరకు రైల్వే నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం 50 శాతం వ్యయం చేయడానికి సిద్ధంగా ఉందని, మెదక్-అక్కన్నపేట రైల్వే లైన్ మంజూరు చేయాలని కోరుతూ అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, రైల్వే మంత్రి లాలుప్రసాద్ యాదవ్, కేంద్రప్రభుత్వానికి లేఖ వ్రాయగా, స్వయంగా ఢిల్లీ వెళ్లి తాను అందించానని శశిధర్ రెడ్డి తెలిపారు. నెల రోజుల్లోనే కేంద్రం మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీచేసిందన్నారు. 108, 104, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరమ్మ పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, బిసి, ఎస్సీ,ఎస్టీ లకు సబ్సీడీతో రుణాలు, పావలా వడ్డీకే రైతులకు పంట రుణాలు, స్వయసహాయక డాక్రా సంఘాలకు ఇందిరాక్రాంతి పథకం ద్వారా మహిళలకు రుణాలు అందించి చిరస్థాయిగా ప్రజల గుండెల్లో నిలిచిన నేతగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి గుర్తుండిపోయారని కొనియాడారు. రాజీవ్ నగరబాట,రాజీవ్ పల్లెబాట, ఇందిరమ్మ చెరువులు, కుంటల అభివృద్ధి, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్, బిఆర్ జి ఎఫ్ తదితర గ్రాంట్ల ద్వారా మెదక్ నియోజకవర్గంలో ఎన్నో సిసి రోడ్లు, రహదారులు, త్రాగునీటి కోసం పెద్ద ఎత్తున నిదులు మంజూరు చేశారని, వైయస్ సేవలు మర్చిపోలేనివని, వైయస్ తో తనకు చాలా మంచి అనుబంధాలు ఉన్నాయని శశిధర్ రెడ్డి తెలిపారు.

## వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి

## -రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హొందాన్



అక్షర విజేత, నిజామాబాద్ సిటి : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివని రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ని కాంగ్రెస్ భవన్ లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఎల్లప్పుడూ పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి గురించి ఆలోచించిన వ్యక్తి వైఎస్సార్ అని, ఆయన లేని లోటు ఎవరు తీర్చలేని ఆయన అన్నారు. నిజామాబాద్ జిల్లాకు రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని, జిల్లాలో విద్యార్థుల కోసం తెలంగాణ యూనివర్సిటీ , మెడికల్ కళాశాల, గుత్ప అలీ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ లు ఆయన హయాంలోని వచ్చాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు వేణురాజ్, రాష్ట్ర ఎన్ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి విపుల గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, బీసీ సెల్ అధ్యక్షులు నరేందర్, మహిళా కాంగ్రెస్ నాయకులు చంద్రకళ,స్వామి గౌడ్,సాయిలు, ప్రమోద్ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజశేఖర్ రెడ్డి సేవలు ఎన్నటికీ మరువలేనివని, ఎల్లప్పుడూ పేద మధ్యతరగతి ప్రజల అభివృద్ధి గురించి ఆలోచించిన వ్యక్తి వైఎస్సార్ అని, ఆయన లేని లోటు ఎవరు తీర్చలేని ఆయన అన్నారు. నిజామాబాద్ జిల్లాకు రాజశేఖర్ రెడ్డి చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని, జిల్లాలో విద్యార్థుల కోసం తెలంగాణ యూనివర్సిటీ , మెడికల్ కళాశాల, గుత్ప అలీ సాగర్ లిఫ్ట్ ఇరిగేషన్ లు ఆయన హయాంలోని వచ్చాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు వేణురాజ్, రాష్ట్ర ఎన్ఎస్ యుఐ ప్రధాన కార్యదర్శి విపుల గౌడ్, సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, బీసీ సెల్ అధ్యక్షులు నరేందర్, మహిళా కాంగ్రెస్ నాయకులు చంద్రకళ,స్వామి గౌడ్,సాయిలు, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.పాల్గొన్నారు.

## నేటికీ ప్రజల గుండెల్లో వైఎస్సార్ పదిలం



అక్షర విజేత నేలకొండపల్లి
ఖమ్మం/కూసుమంచి: తన సంక్షేమ పథకాలతో అట్టడుగు నుంచి అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూర్చిన ఉమ్మడి రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి వైఎస్. రాజశేఖర రెడ్డి నేటికీ ప్రజల గుండెల్లో పదిలంగా ఉన్నారని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి అన్నారు. మహానేత 75వ జయంతిని పురస్కరించుకుని సోమవారం తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంప్ కార్యాలయాల్లో, కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ చిత్రపటాలకు పూలమాలలు వేసి.. జోహార్ వైఎస్సార్ అంటూ ఘన నివాళులు అర్పించారు.
క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డితో కలిసి కేక్ కటింగ్..
మంత్రి పొంగులేటి ఖమ్మం క్యా%శీ%ప్ కార్యాలయంలో ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తో కలిసి ఎంపీ రఘురాంరెడ్డి కాంగ్రెస్ నాయకులు, శ్రేణుల నడుమ కేక్ కట్ చేశారు.
అనంతరం ఆయా కార్యక్రమాల్లో.. కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ఎంపీ మాట్లాడుతూ.. దివంగత నేత వైఎస్సార్ రెండు దఫాల ముఖ్యమంత్రి పదవిలో ఉన్నప్పుడు కేవలం ఆరున్నర ఏళ్ళ లోనే ఉమ్మడి రాష్ట్రానికి ఎంతో చేశారని గుర్తుచేసుకున్నారు. ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్మెంట్, 108 వంటి ప్రతిష్టాత్మక పథకాలతో పేదల కలను సాకారం చేశారని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులతో రైతన్నలకు అండగా నిలిచారని చెప్పారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో చేసింది ఏమీ లేదని ఎద్దేవా చేశారు. ఆ దివంగత మహానేత వైయస్సార్ పేరు నిలిపేలా, ఆయన స్ఫూర్తి నింపేలా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి, ఇతర మంత్రివర్గం నేతృత్వంలో ప్రజా సంక్షేమ పాలన మన రాష్ట్రంలో సాగుతోందని తెలిపారు.
ఈ కార్యక్రమాల్లో..: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఎంపీపీలు శ్రీనివాస్, మంగీలాల్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రామ సహాయం మాధవి రెడ్డి, కాంగ్రెస్ కూసుమంచి మండల అధ్యక్షులు మట్ట గురవయ్య, నాయకులు నల్లమల వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, హఫీజుద్దీన్, బజ్జూరి వెంకటరెడ్డి, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కొప్పుల చంద్ర శేఖర్ రావు, కొత్తా సీతారాములు, లింగాల రవికుమార్, మలీదు వెంకటేశ్వర్లు, పద్మజా రెడ్డి, శ్రీ కళా రెడ్డి, ఏనుగు వెంకటరెడ్డి, భీష్మ చారి, లింగారెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, రమాదేవి, బాణాల లక్ష్మణ్, తిరుపతమ్మ, మాదాసు ఉపేందర్, పెంద్ర అంజయ్య, వెంపటి రవి, రామిరెడ్డి, చల్లా రామకృష్ణారెడ్డి, మొగిలిచర్ల సైదులు, తుపాకుల వెంకన్న, నరసింహారావు, తోట ప్రసాద్, చింతమల్ల గురుమూర్తి, మెండె వెంకటేష్ యాదవ్, యువనేత గోపి, కాంపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 15న రిటైర్డ్ ఉద్యోగుల ధర్నా




అక్షర విజేత, నిజామాబాద్ సిటి : రాష్ట్ర ప్రభుత్వా రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జులై 15న నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పెన్షనర్ల జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా కార్యవర్గం నిర్ణయించింది. సోమవారం జిల్లా అధ్యక్షులు కే. రామ్మోహన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పెండింగ్ లో ఉన్న నాలుగు డిఏలను తక్షణమే విడుదల చేయాలని, నగదు రహిత వైద్యాన్ని అన్ని కార్పోరేట్, ప్రైవేటు ఆసుపత్రులలో అనుమతించాలని డిమాండ్ చేస్తూ ఈ ధర్నాను నిర్వహిస్తున్నట్లు నిజామాబాద్ డివిజన్ అధ్యక్షులు సిర్పా హనుమాన్లు తెలిపారు. 30 శాతం ఫిట్మెంట్ తో పే డివిజన్ కమిషన్ ని విడుదల చేయాలని, ఇంకా పెండింగ్ లో ఉన్న పలు సమస్యల పరిష్కారానికి తక్షణమే చర్యలు చేపట్టాలని కార్యవర్గం తీర్మానించిందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుదం మధుసూదన్, జిల్లా నాయకులు ఈవీఎల్ నారాయణ, లావు వీరయ్య, బట్టి గంగాధర్, భోజరావు, బన్సీలాల్, రాజేందర్, రాధాకృష్ణ, ప్రసాదు, పురుషోత్తం బోధన్ డివిజన్ అధ్యక్షులు కృష్ణారావు, ఆర్మూర్ డివిజన్ అధ్యక్షులు బాబా గౌడ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.